


# విజయభాను

45వ వార్షికోత్సవం విజయభాను

విశాఖపట్నం, మంగళవారం 21-06-2022 VIJAYABHANU DAILY ⁎ VISAKHAPATNAM సంపుటి : 45 సంచిక : 234 పేజీలు : 08 వెల : 1 రూపాయి

# కొత్తగా మహిళా మార్టుల ఏర్పాటు

## రహదారులు అందంగా తీర్చిదిద్దాలి

## పట్టణాభివృద్ధిపై సీఎం జగన్ కీలక ఆదేశాలు



అమరావతి: మురుగుతో కృష్ణా, గోదావరి నదులు కలుషితం కాకుండా పటిష్ట నివారణ చర్యలు తీసుకోవాలని ఏపీ సీఎం వైఎస్ జగన్ అధికారులను ఆదేశించారు. మురుగునీటి శుద్ధికోసం తీసుకున్న, తీసుకోవాల్సిన చర్యలు, విజయవాడలో కాలువల సుందరీకరణపై సమగ్ర నివేదిక ఇవ్వాలన్నారు. రాష్ట్రంలోని ప్రధాన నగరాలు, మున్సిపాల్టీల్లో పారిశుధ్ధ్య నిర్వహణకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని చెప్పారు. విజయవాడ, విశాఖపట్నంలో విమానాశ్రయాలకు వెళ్లే రహదారులను అందంగా తీర్చిదిద్దాలని సూచించారు.

పురపాలక, పట్టణాభివృద్ధి శాఖపై సీఎం జగన్ సమీక్షించారు. పురపాలక శాఖలో చేపడుతున్న వివిధ అభివృద్ధి పనుల పురోగతిని అధికారులు సీఎంకు వివరించారు. టిడ్కో ఇళ్ల నిర్మాణానికి సంబంధించి కల్పిస్తున్న మౌలిక సదుపాయాలపై సీఎం చర్చించారు.

త్వరగా ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయాలని ఆదేశించారు. నిర్దేశించుకున్న సమయంలోగా పనులు పూర్తిచేసి లబ్ధిదారులకు అందించాలని స్పష్టం చేశారు. ఆలోగా రిజిస్ట్రేషన్లు పూర్తిచేసి లబ్ధిదారులకు అందించాలని చెప్పారు.

**జలాల శుద్ధిపై ప్రత్యేక దృష్టి..**

నగరపాలక, పురపాలక సంస్థల్లో రోడ్ల అభివృద్ధిపైనా సీఎం సమీక్షించారు. రోడ్లపై గుంతలు పూడ్చే పనులు ముమ్మరంగా చేస్తున్నామని అధికారులు సీఎంకు వివరించారు. ఇప్పటికే 51.92 శాతం పనులు పూర్తయ్యాయని, జులై 15 నాటికి రోడ్లపై గుంతలు లేకుండా పనులు పూర్తి చేస్తామని తెలిపారు. "మురుగు జలాల శుద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలి. మురుగు శుద్ధిచేసిన తర్వాతనే అవి కాల్వల్లోకి, నదుల్లోకి చేరాలి. ఈ ప్రాజెక్టుపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలి. సమగ్రమైన పారిశుధ్ధ్య నిర్వహణ ద్వారా ప్రజారోగ్యానికి అధిక ప్రాధాన్యత ఇవ్వగలుతాం. ఇందులో సిబ్బంది పాత్ర అత్యంత కీలకం. ఆ ఉద్దేశంతోనే సిబ్బంది వేతనాలను రూ.12 వేల నుంచి రూ. 18 వేలకు పెంచాం" అని జగన్ తెలిపారు.

**ప్రతి నియోజకవర్గంలో స్మార్ట్‌టౌన్‌షిప్స్..**

జగనన్న హరిత నగరాలు, స్మార్ట్ టౌన్‌షిప్స్‌పై సీఎం సమీక్షించారు. "రాష్ట్రంలోని ప్రధాన నగరాలు, పట్టణాల్లో ఎంపిక చేసిన రోడ్లను అభివృద్ధి చేసి అందంగా తీర్చిదిద్దాలి. ప్రతి నియోజకవర్గంలో స్మార్ట్‌టౌన్‌షిప్స్ ప్రారంభం కావాలి. నగరాలు, పట్టణాల్లో నిర్మాణంలో ఉన్న ఫ్లై ఓవర్లను, ఆర్వోబీలను సత్వరమే పూర్తిచేయాలి. అనుమతులు మంజూరైన చోట వెంటనే నిర్మాణాలు ప్రారంభించేలా తగిన చర్యలు తీసుకోవాలి. జులైలో కొత్తగా మహిళా మార్టులను ఏర్పాటు చేస్తున్నాం. ఇప్పటికే 6 చోట్ల నడుపుతున్నాం. పైలెట్ ప్రాజెక్టుగా ఏర్పాటు చేసిన మార్టులు ఎలా నడుస్తున్నాయో సమీక్ష చేయాలి. అవి సమర్థంగా నడిచేలా చర్యలు తీసుకోవాలి" అని సీఎం జగన్ అధికారులను ఆదేశించారు.

# రాష్ట్రంలో పారిశ్రామిక మహా విప్లవం

- తిరుపతిలో 8 భారీ ప్రాజెక్టులు ప్రారంభించనున్న సీఎం జగన్
- జోకర్ గా మారిన 40 ఇయర్స్ ఇండస్ట్రీ బాబు
- బాబు చేనులో మేస్తే అయ్యన్న గట్టున మేయడుగా
- ట్విట్టర్ వేదికగా ఎంపీ(రాజ్యసభ) విజయసాయి రెడ్డి





విశాఖపట్నం (విజయభాను న్యూస్) : రాష్ట్రంలో పారిశ్రామిక మహా విప్లవం ప్రారంభమయ్యిందని ఈ నెల 23న ఒకేసారి రూ.3,644.32 కోట్ల విలువగల ఎనిమిది భారీ ప్రాజెక్టులకు సీఎం జగన్ తిరుపతి వేదికగా శ్రీకారం చుట్టనున్నారని రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయి రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం ట్విట్టర్ వేదికగా పలు అంశాలు వెల్లడించారు. తిరుపతి సమీపంలోని ఎలక్ట్రానిక్ మాన్యుఫాక్చరింగ్ క్లస్టర్ ఏర్పాటు చేసిన 5 ఎలక్ట్రానిక్ కంపెనీల ఉత్పత్తుల్ని ప్రారంభించడంతో పాటు అదనంగా రెండు ఎలక్ట్రానిక్ కంపెనీలు, ఒక పాదరక్షల తయారీ కంపెనీ నిర్మాణ పనులకు భూమి పూజ చేయనున్నారని తెలిపారు.

టీసీఎల్, డిక్సన్, ఫాక్స్ లింక్, సన్నీ, కార్బన్ కంపెనీలు ప్రారంభం కానున్నాయని, అపాచీ పాదరక్షల తయారీ యూనిట్, ఫాక్స్ లింక్ విస్తరణ, డిక్సన్ టెలివిజన్ సెట్స్ కంపెనీలకు శంకుస్థాపన జరగనుందని పేర్కొన్నారు. 20.139 మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయని తరువాయి 2లో..

# ప్రభుత్వ భవన నిర్మాణాలు వేగవంతం కావాలి

**రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి డా. సీదిరి అప్పలరాజు**



శ్రీకాకుళం : జిల్లాలో చేపడుతున్న ప్రభుత్వ భవన నిర్మాణాలన్నీ ప్రజా ప్రతినిధుల భాగస్వామ్యంతో వీలైనంత త్వరితగతిన పూర్తిచేయాలని రాష్ట్ర పశుసంవర్ధక శాఖామాత్యులు డా. సీదిరి అప్పలరాజు పేర్కొన్నారు. సోమవారం ఉదయం ప్రజాప్రతినిధులు మరియు జిల్లా కలెక్టర్, సంబంధిత అధికారులతో ఆయన టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం నిర్మిస్తున్న గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, వై.ఎస్.ఆర్.హెల్త్ క్లినిక్స్, డిజిటల్ లైబ్రరీలు, బల్క్ మిల్క్ కూలింగ్ యూనిట్స్ తదితర భవన నిర్మాణాలు ప్రాధాన్యత క్రమంలో త్వరితగతిన పూర్తిచేయాలని అన్నారు. ఇప్పటివరకు గ్రౌండింగ్ కాని భవనాలు ఉంటే తక్షణమే వాటిని గ్రౌండింగ్ చేయాలని, వీటిలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్, జిల్లా పరిషత్ మరియు మండల పరిషత్ ప్రాదేశిక సభ్యులు, సర్పంచులు కూడా భాగస్వాములు కావాలని పిలుపు తరువాయి 2లో..

# గంగవరం పోర్టు ఉద్యోగుల వేతనాల పెంపుపై సత్వర నిర్ణయం తీసుకోండి

- గంగవరం పోర్ట్ సీఈఓకి మంత్రి అమర్ సూచన
- 2 నెలల్లో పరిస్థితి చక్కబడుతుందన్న సీ .ఈ. ఓ. సాంబశివరావు



విశాఖపట్నం(విజయభాను న్యూస్) : గంగవరం పోర్ట్ ఉద్యోగుల వేతనాల పెంపు విషయంలో సత్వర నిర్ణయం తీసుకోవాలని గంగవరం పోర్టు సీఈఓ సాంబశివరావును రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి అమర్ నాథ్ సూచించారు. తమకు చాలాకాలంగా వేతన పెంపు జరగలేదని, పోరులో ఉద్యోగులకు కనీస వసతులు కూడా యుజమాన్యం కల్పించడం లేదని పోరు ఉద్యో గుల సంఘ ప్రతినిధులు -మంత్రి అమర్ దృష్టికి తీసుకువచ్చారు. స్థానిక సర్క్యూట్ హౌస్ లో సోమవారం పోర్టు అధికారులు, ఉద్యోగ సంఘ ప్రతినిధుల మంత్రి అమర్ సమావేశమై వివిధ అంశాలపై చర్చించారు. పోర్టులు పని చేస్తున్న ఉద్యోగులుఅందరిని యాజమాన్యం సమానంగా చూడడం లేదని ఉద్యోగుల సంఘ ప్రతినిధులు ఆరోపించారు. అందరికి ఒకే విధంగా జీతభత్యాలు పెరగడం లేదని వారు ఆతన వ్యక్తం తరువాయి 2లో..

# శ్రీకాకుళం జిల్లాలో ఎలుగుబంటి బీభత్సం..

## 8 మందికి తీవ్రగాయాలు

వజ్రపుకొత్తూరు: శ్రీకాకుళం జిల్లా వజ్రపుకొత్తూరులో ఎలుగుబంటి బీభత్సం సృష్టించింది. కిడిసింగి-వజ్రపుకొత్తూరు మధ్య జీడి, కొబ్బరితోటల్లో పనిచేస్తున్న 8 మంది రైతులపై ఎలుగుబటి దాడి చేయడంతో వారు తీవ్రంగా గాయపడ్డారు. వీరిలో ఆరుగురి పరిస్థితి విషమంగా ఉంది. వజ్రపుకొత్తూరుకు చెందిన అప్పలస్వామి, పురుషోత్తం, చలపతి, షణ్ముఖరావు, సంతోష్, తులసీదాస్ పరిస్థితి విషమంగా ఉండటంతో వారిని శ్రీకాకుళం రిమ్స్‌కు తరలించారు. ఎలుగు దాడిలో 10 పశువులు కూడా తీవ్రంగా గాయపడ్డాయి. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని వివరాలు అడిగి తెలుసుకున్నారు. మరోవైపు ఈ విషయంపై మంత్రి సీదిరి అప్పలరాజు ఆరా తీశారు. తక్షణమే క్షతగాత్రులకు మెరుగైన చికిత్స అందించాలని ఆయన ఆదేశించారు. ఎలుగుబంట్ల నివారణకు అటవీశాఖ అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలని సూచించారు.




# నాడు - నేడులో పాఠశాల భవన నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : జిల్లాలో నాడు-నేడు పనుల కింద మంజూరు చేసిన పాఠశాల భవన నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులను జిల్లా కలెక్టరు డా. ఎ.మల్లిఖార్జున ఆదేశించారు. సోమవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో తహశీల్దార్ లు మరియు ఎం.పి.డి.ఓ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా లో నాడు - నేడు పనులు పెండింగ్ కు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఇసుక నిల్వలు బాగా ఉన్నందున వినియోగించు కోవాలని అన్నారు. పట్టణ ఆరోగ్య కేంద్రాల పనులను వేగవంతం చేసి, పని పూర్తి కాబడిన భవనాలను త్వరగా ప్రారంభించి ప్రజలకు అందుబాటులో ఉంచాలని అన్నారు. వైఎస్సార్ గ్రామ ఆరోగ్య కేంద్రాల నిర్మాణ పనులు చాలా నెమ్మదిగా జరుగుతున్నాయని తరువాయి 2లో..

## మురళీ నగర్‌లో గీతం ఉచిత వైద్యశిబిరం



మురళీనగర్ (విజయభాను న్యూస్) :

గీతం దంత వైద్య కళాశాల మరియు ఆస్పత్రి ఆధ్వర్యంలో సోమవారం స్థానిక మురళీనగర్‌లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉచిత దంత వైద్య శిభిరాన్ని నిర్వహించారు. ఈ దంత వైద్య శిభిరంలో దాదాపు 135 మందికి పైగా స్థానిక ప్రజలు పాల్గొని దంత పరీక్షలు చేయించుకున్నారు. గీతం దంత వైద్య కళాశాల ఆస్పత్రి వైద్య నిపుణులు డాక్టర్ బి.సునీల్, డాక్టర్ నికితా నాయుడు, డాక్టర్ వినాలా రెడ్డి, డాక్టర్ ఐ.ప్రవిలిక, డాక్టర్ ఎమ్.జి.మ్రుదుల, డాక్టర్ ఐ.విశ్రాసి, డాక్టర్ జి.జానికీ తదితరులు పాల్గొన్నారు. సాధారణ వైద్య పరీక్షలతో పాటు దంత పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. ఈ ఉచిత వైద్య శిభిరానికి కో ఆర్డినేటర్‌గా కె.ముత్యాల నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## 2, 3, 4, 5వ జోన్లలో గురువారం త్రాగు నీటికి అంతరాయం

విశాఖపట్నం (విజయభాను న్యూస్) : మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ పరిదిలోని 2 నుండి 5వ జోన్లలో త్రాగు నీటికి అంతరాయం కలుగునని జివిఎంసి మంచినీటి విభాగపు పర్యవేక్షక ఇంజినీరు కె వి ఎన్ రవి ఒక ప్రకటనలో తెలిపారు. జివిఎంసి టిఎస్ఆర్ ప్రాంగణంలో వున్న గోదావరి, మాస్టర్, ఓల్డ్ రిజర్వాయర్లలో సిల్ట్ తీసి శుభ్రం చేయుట, గోదావరి పంపింగుల వాల్వులను మార్పు, స్మార్ట్ సిటీ ఆధ్వర్యంలో ఎలెక్ట్రికల్ కేబుల్ మార్పు, బ్రేకర్స్ ఏర్పాటు చేయడం వంటి పనులు జరుగుతుంది కావున, ఈ నెల 23వ తేది గురువారం ఉదయం 9.00 గంటల నుండి సాయంత్రం 6.00 గంటల వరకు మంచి నీటి సరఫరా దిగువ తెలిపిన ప్రాంతాలలో నిలుపుదల చేయబడునని తెలిపారు.

ముఖ్యంగా రెండవ జోన్ లోని 8వ వార్డు నుండి 13వ వార్డు వరకు, మూడవ జోన్ లోని 15వ వార్డు నుండి 22వ వార్డుల వరకు 21, 23, 24, 27 వార్డులలో, నాలుగవ జోన్ లోని 28వ వార్డు నుండి 39వ వార్డుల వరకు, అయిదవ జోన్ లోని 26, 27, 41, 42, 43, 44, 44, 45వ వార్డులలో త్రాగునీటికి అంతరాయం ఏర్పడుతుందన్నారు. కావున త్రాగు నీటికి కలుగుతున్న అసౌకర్యానికి చింతిస్తూ, నగర ప్రజలు సహకరించవలసినదిగా జివిఎంసి కమిషనర్ తరుపున కోరుచున్నామని పర్యవేక్షక ఇంజినీరు తెలిపారు.

## 28న బీమవరం సభలో మోడీ ప్రత్యేక హోదా ప్రకటించాలి

**- రాష్ట్ర హక్కులను హరించవేస్తున్న మోడీ, జగన్**

**- కాకినాడ జిల్లా సిపిఐ కార్యవర్గం సమావేశము లో రావుల వెంకయ్య**



సామర్లకోట (విజయభాను న్యూస్) : రాష్ట్రానికి రావలసిన ప్రత్యేక హోదా ,పోలవరం ప్రాజక్టు నిధులు ,కడప స్టీల్ ఫ్యాక్టరీ ,విశాఖ రైల్వే జోన్ తదితర హక్కులను తీసుకురావడం లో ముఖ్యమంత్రి జగన్ విఫలం అయ్యారని ,సాయం చేయడం లో మోడీ ప్రజలను మోసం చేసారని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు రావుల వెంకయ్య పిలుపు నిచ్చారు. సోమవారం మధ్యాహ్నము స్థానిక ఏఐటీయూసీ కార్యాలయములో పార్టీ జిల్లా కార్యవర సమావేశము జి లోవరత్నం అధ్యక్షతన జరిగింది. ఈ సందర్బంగా అయన మాట్లాడుతు ఎన్నికల ముందు జగన్ ఎక్కువ ఎంపీ స్థానాలు ఇస్తే కేద్ర కేంద్ర మెడలు వంచి ప్రత్యేక హోదా సాధిస్తానని అని చెప్పారని పోలవరం రెండు సంవత్సరాల్లో పూర్తి చేస్తానని చెప్పిన ఈ ముఖ్యమంత్రి ఎన్నికల హామీలను తుంగలో తొక్కారని వెంకయ్య అన్నారు నరేంద్ర మోడీ విభజన హామీలను ఒక్కటీ అమలు చేయడం లేదని రాష్ట్రానికి మొండి చేయి చూపిస్తున్నారని ఇలాంటి ప్రధాన మంత్రి మన రాష్ట్రానికి రావడం సిగ్గుచేటు అన్నారు 28న భీమవరం లో జరిగే సభలో ప్రధానమంత్రి ప్రత్యేక హోదా ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు.

సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాటిపాక మధు మాట్లాడుతూ పార్టీ జిల్లా ప్రథమ మహాసభ జూలై 28 న కాకినాడలో జరగనుందని దానికి ముందు అన్ని మండల నియోజకవర్గ మహాసభలు పూర్తిచేయాలని మధు అన్నారు. ఈ నెల 22న సామర్లకోటలో జరిగే మహాసభకు అన్నివర్గాల వారు జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఇంకా ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పి సత్యనారాయణ జిల్లా సహాయ కార్యదర్శి లు తోకల ప్రసాద్ ,జి .లోవ రత్నం బోడకొండ తదితరులు పాల్గొన్నారు.

## వివిధ శాస్త్రాల కలయికతోనే నూతన ఆవిష్కరణలు

**గీతం "స్తుతి" కార్యక్రమంలో నన్నయ్య వర్సిటీ విసి**



సాగర్‌నగర్ (విజయభాను న్యూస్) :

శాస్త్రవిజ్ఞానం కొత్త పుంతలు తొక్కాలంటే పరిశోధకులు ఏ ఒక్క శాస్త్రానికో పరిమితం కారాదని నూతన ఆవిష్కరణలకు భౌతిక, రసాయనిక, జీవ శాస్త్రాల మద్య అంతర్ విభాగ పరిశోధనలు కీలకమని ఆదికవి నన్నయ్య విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎన్.జగన్నాదరావు పేర్కొన్నారు. ఇంజనీరింగ్, సైన్స్ పరిశోధనలను ప్రోత్సహించడానికి, అద్యాపకులలో, విద్యార్థులలో అవగాహన పెంచడానికి భారత ప్రభుత్వ శాస్త్ర సాంకేతిక విభాగం (డిఎస్‌టి) ఆంధ్రప్రదేశ్‌లో గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ద్వారా నిర్వహిస్తున్న "స్తుతి" కార్యక్రమాన్ని రాజమండ్రి ప్రభుత్వ పిజి కళాశాలలో సోమవారం ఆయన ముఖ్య అతిధిగా హజరై ప్రారంభించారు. అధ్యాపకులు నిరంతర అధ్యయనం ద్వారా నైపుణ్యాలను పెంచుకోవాలని అందుకు "స్తుతి" వంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయన్నారు. గీతం "స్తుతి" ప్రాజెక్టు కో-ఆర్డినేటర్ డాక్టర్ బళ్ళశ్రీనివాసప్రసాద్ మాట్లాడుతూ గీతం స్తుతి ప్రాజెక్టులో భాగంగా రాష్ట్రంలోని వివిధ కళాశాలలో వారం రోజుల పాటు శిక్షణా కార్యక్రమాలను ఏడాది పొడవునా నిర్వహిస్తామన్నారు. ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి.కె.విశ్వేశ్వరరావు, శిక్షణ కార్యక్రమ కోఆర్డినేటర్ డాక్టర్ బి.మల్లిఖార్జున పాల్గొని ప్రసంగించారు. శిక్షణలో భాగంగా ఎక్స్‌ప్లోరింగ్ దా రీసెర్చి ఇన్నోవేషన్స్ ఇన్ సైన్సెస్ విత్ హేండ్స్ ఆన్ ఎక్స్‌పీరిన్స్ అనే అంశంపై అంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలోని అధ్యాపకులకు శిక్షణ ఇవ్వనున్నారు.

## కేంద్ర పథకాలు ప్రతి ఒక్కరికి తెలియజేస్తాం

*- బీజేపీ నేత కేఎన్ఆర్*



గాజువాక (విజయభాను న్యూస్) : చినగంట్యాడ మండలం పోలింగ్ బూత్ నంబరు 107 ప్రాంతం పాతకర్నవానిపాలెంలో సోమవారం నియోజకవర్గ కోఆర్డినేటర్ శక్తికేంద్రప్రముఖ్ కరణంరెడ్డి నరసింగరావు బూత్ సశక్తికరణ్ అభియాన్ కార్యక్రమాన్ని ప్రారంబించి ప్రతి ఇంటికి వెల్లి కేంధ్ర సంక్షేమ పతకాలను వివరించారు. లబ్దిదారులను ఏఏ పథకాలు అందాయి అడిగి తెలుకున్నారు. ఈ సందర్బంగ నరసింగరావు మాట్లాడుతూ కేంద్రం ఇస్తున్న పతకాలకు రాష్ట్రం తన స్టిక్కర్ వేసుకుంటుందన్నారు. కేంద్రం ఇస్తున్న పథకాల ద్వారా కరోన సమయంలో గరీభ్ అన్న యోజన పథకం ద్వారా ప్రతి ఒక్కరికీ ఐదు కేజీల బియ్యం ఇచ్చామని,పియం ఆవాస్ యోజన పథకం ద్వారా స్కీమ్ బిల్డింగుకి ఒక లక్ష ఎనభైవేల రూపాయలు,జన్ థన్ పథకం ద్వారా జీరో బ్యాలెంస్ బ్యాంకు అకౌంటు,ఉజాలా యోజన పథకం ద్వారా సబ్సిడీపై ఎల్.ఇ.డి బల్బులు ఇచ్చామని, ఆయుస్మాన్ భారత్ ద్వారా (ఆరోగ్య శ్రీ )ఉచితంగా వైధ్యం ఇస్తున్నామని,స్వచ్ఛ భారత్ పథకం ద్వారా వ్యక్తిగత మరుగుదొడ్డి నిర్మించామని,ఉజ్వల యోజన పథకం ద్వారా గ్యాస్ కనెక్షన్ ఇచ్చామని,ముద్ర పథకం ద్వారా చిరువ్యాపారులకు పెట్టుబడి నిమిత్తం బ్యాంకు నుంచి ఋణం అందజేసామని,సౌభాగ్య యోజన్ ద్వారా మొదటిసారి కరెంట్ కనెక్షన్ పొందినవారికి ,జల్ జీవన్ మిషన్ ద్వారా మొదటిసారి కొలాయి కనెక్షన్ పొందినవారికి కేంద్రమే సహాయం చేసిందని ,ఇవన్నీ బీజేపి కేంద్రప్రభుత్వ పథకాలని ప్రజలకు తెలియజేస్తూ, రాష్ట్రప్రభుత్వం తన స్టిక్కర్ అంటించుకుంటుందనే నిజాన్ని ప్రజలకు తెలియదేయడమైనదని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

## రాష్ట్రంలో పారిశ్రామిక మహా విప్లవం

తెలిపారు. క్రీస్తు పూర్వమే అరిస్టాటిల్, ఆ తర్వాత అనేక మంది శాస్త్రవేత్తలు భూమి గుండ్రంగా ఉందని శాస్త్రీయంగా నిరూపించిన విషయం తెలిసిందే. అయితే భూమి బల్లపరుపుగా ఉందంటూ టీడీపీ మూరు?లు వాదిస్తుంటారని, ఆ పార్టీ నేత చంద్రం ఇంకా అప్ డేట్ కాలేదని 'నేనుంటే కరోనా వచ్చేదా తమ్ముళ్లూ... అంటూ జనానికి హాస్యం పంచుతున్నాడని అన్నారు. అమరావతిని ఏసీ చేస్తా, సముద్రాన్ని కంట్రోల్ చేస్తానంటూ కామెడీ డైలాగ్స్ తో ఈ 40 ఇయర్స్ ఇండస్ట్రీ ప్రజల దృష్టిలో చివరికి జోకర్ గా మిగిలాడని పేర్కొన్నారు. ఆవు చేనులో మేస్తే దూడ గట్టున మేయదని, దూడ కూడా చేనులోనే మేస్తుందని అన్నారు. తేదేపా చంద్రబాబు ఎన్టీఆర్ స్థాపించిన పార్టీని కబ్జా చేసాడని, నదిని కబ్జా చేసి అక్రమ నివాసం కట్టుకున్నాడని, పోరంబోకు భూమిని కబ్జా చేసి మంగళగిరిలో టీడీపీ కార్యాలయం నిర్మించుకున్నారని నాయకుడి దారిలో ఇప్పుడు దూత అయ్యన్న పాత్రుడు పంట కాలువ కబ్జా చేసి ఇల్లు నిర్మించాడని అన్నారు. ఆవు దూడల కబ్జాల పర్వం ఇలా కొనసాగుతోందని అన్నారు.

### గంగవరం పోర్టు ఉద్యోగుల వేతనాల పెంపుపై

## సత్వర నిర్ణయం తీసుకోండి

చేశారు. చాలి చాలని జీవనాన్ని సాగించ లేక పోతున్నాతుని వారు గోడు వెళ్ల బచ్చుకున్నారు. దీనిపై పోర్ట్ సిఈఓ సాంబశివరావు స్పందిస్తూ పోర్టు ప్రస్తుతం అదాని గ్రూప్ లో విలీనం అవుతోందని, మరో రెండు నెలల్లో కార్మికుల సమస్యలు పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామని ఆయనహామీఇచ్చారు. ఈ విషయమై మంత్రి అమర్ స్పందిస్తూ ,పోర్టు విలీన ప్రక్రియ ప్రక్రియ తరువాత పోర్టులోని ఉద్యోగ, కార్మికులకు జీతాల పెంపు ఆశాజనకంగా ఉండాలని సూచించారు.. వచ్చేనెల ఒకటలో తేదీన తిరిగి సమావేశమై ఈ అంశంపై చర్చించాలని మంత్రి అమర్ సూచించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, కార్పొరేటర్ గంగారం తదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ భవన నిర్మాణాలు

## వేగవంతం కావాలి

నిచ్చారు. క్షేత్రస్థాయిలో జరుగుతున్న భవన నిర్మాణాలు పూర్తిచేసేందుకు అధికారులతో కలిసి అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని మంత్రి కోరారు. జిల్లావ్యాప్తంగా భవన నిర్మాణాలకు అవసరమైన సిమెంట్, ఇసుక, స్టీల్ సిద్ధంగా ఉందని, అలాగే ఇప్పటివరకు ఆన్ లైన్ నందు నమోదుకాబడిన బిల్లులన్నీటికీ చెల్లింపులు జరిగినట్లు మంత్రి వివరించారు. కావున పంచాయతీరాజ్ శాఖ ఇంజినీరింగ్ అధికారులు సచివాలయ భవనాలతో పాటు ఇతర భవన నిర్మాణాలన్నీ వేగవంతం చేసి వినియోగంలోకి తీసుకురావాలని మంత్రి ఆదేశించారు. బిల్లులు పెండింగులో ఉంటే వాటిని తక్షణమే అప్ లోడ్ చేయాలని తెలిపారు. వై.ఎస్.ఆర్.హెల్త్ క్లినిక్స్ భవన నిర్మాణాలు పూర్తయితే అక్కడ నుండే టెలీమెడిసిన్ ప్రజలకు అందుబాటులోకి వస్తుందని, అలాగే ప్రజలకు అన్నీ చేరువ చేసే ప్రయత్నంలో మీరు భాగస్వాములు కావాలని మంత్రి పిలుపునిచ్చారు. ఈ టెలీ కాన్ఫరెన్స్ లో శాసనమండలి సభ్యులు దువ్వాడ శ్రీనివాస్, ఎచ్చెర్ల, పాతపట్నం శాసనసభ్యులు గొర్లె కిరణ్ కుమార్, రెడ్డి శాంతి, జిల్లా పరిషత్ మరియు మండల పరిషత్ ప్రాదేశిక సభ్యులు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## నాడు - నేడులో పాఠశాల భవన నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలి



అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సచివాలయ భవనాలు పురోగతి అడిగి తెలుసుకున్నారు. చాలా చోట్ల సామాగ్రి కొరత యున్నదని అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, ప్రతి భవనానికి కావలసిన మొత్తం సామాగ్రి వివరాలు తెలియజేయాలని ఆదేశించారు. అదేవిధంగా స్థల ఎంపిక జరిగి, మంజూరు చేయబడిన భవనాలు జిల్లా కలెక్టర్ ప్రమేయం లేకుండా ఎట్టి పరిస్థితి లోనూ స్థల మార్పిడి చేయరాదని ఆదేశించారు. పెందుర్తి, అగనంపూడి, గోపాలపట్నం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ల నిర్మాణాల ప్రగతి అడిగి తెలుసుకున్నారు. పెందుర్తి కేంద్రాన్ని 20 రోజులలో పూర్తి చేసి అందజేయాలని ఆదేశించారు. మంజూరు చేసిన అంగన్ వాడీ సెంటర్లు నిర్మాణాలు గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. నిధులు మంజూరు అయినప్పటికి ఇంకా పూర్తి కాని భవనాలను సత్వరమే పూర్తి చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా భీమిలి, ఆనందపురం, పద్మనాభం మరియు పెందుర్తి మండలాలలో పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. అదే విదంగా జగనన్న స్వచ్ఛ సంకల్పం పనులలో భాగంగా గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. డిజిటల్ లైబ్రరీలు, ప్రజా మరుగు దొడ్ల నిర్మాణాలను సత్వరమే పూర్తి చేసి వినియోగంలోకి తీసుకు వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. జలజీవన మిషన్ లో భాగంగా ఈ ఆర్థిక సంవత్సరం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవడానికి అధికారులు కృషి చేయాలన్నారు. పనికి ఆహార పథకం లక్ష్యాలను చేరుకోవడంలో వెనుకబడి ఉన్నామని, గ్రామ పంచాయితీల వారిగా సమీక్షలు జరిపి రోజు వారి కూలీల సంఖ్య పెరిగేల చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ కె.ఎస్.విశ్వనాధన్, తహశీల్దార్ లు , ఎం .పి.డి.ఓలు , సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## వీఆర్వోల బదిలీల పై సమస్యలను
# జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తా

**ఉమ్మడి జిల్లా వీఆర్వోల సంఘ అధ్యక్షులు ఎస్.టి.రామకాసు**



సబ్బవరం(విజయభాను న్యూస్) : ఉమ్మడి జిల్లాలో వీఆర్వోల బదిలీల పై సమస్యలను జిల్లా కలెక్టర్ ల దృష్టికి తీసుకెళ్తానని ఉమ్మడి జిల్లా వీఆర్వో ల సంఘ అధ్యక్షులు ఎస్.టి.రామ కాసు అన్నారు. మండలం లోని ఇరువాడ జిఎస్ ఫంక్షన్ హాల్ లో ఆదివారం జరిగిన జిల్లా వీఆర్వోల సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ వీఆర్వోల సమస్యలను జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామన్నారు. బదిలీల విషయంలో ఆరోగ్య సమస్య లున్న వారికీ మొదట ప్రేయార్టీ ఇవ్వడం జరుగు తుందన్నారు. వీఆర్వోలు విధుల విషయంలో ఎక్కడైనా ఒకేలా తమ తమ విధులు నిర్వహించడం జరుగుతుందని, వారి సందేహాలను నివృత్తి చేసారు. విధినిర్వహణలో వీఆర్వో లు ఎక్కడైనా విధులు నిర్వహించడానికి సిద్ధంగా ఉండా లన్నారు. ఈ సందర్భంగా వీ ఆర్వో ల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

ఈ కార్య క్రమంలో ఎపి గ్రామ రెవిన్యూ అధికారుల సంఘ వ్యవస్థాపక అధ్యక్షులు ఈర్లె శ్రీరామమూర్తి వీ ఆర్వోలు శేషు, పూడి సురేష్, రవి, మూర్తి, విజయశ్రీ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిపక్ష నాయకులపై
# దాడులు చేసి బెదిరించడం ఇదెక్కడి రాజ్యాంగం

**టీడీపీ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు కురిమిని లీలావతి**

భీమునిపట్నం (విజయభాను న్యూస్) : పద్మనాభం మండలం ఐనాడ గ్రామంలో టీడీపీ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు కురిమిని లీలావతి నివాసం లో ఆమెను సోమవారం పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు, అమె విలేకరులతో మాట్లాడుతూ నర్సీపట్నంలో మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు ఇంటి నిర్మాణంలో ప్రభుత్వ భూమిని ఆక్రమించారన్న అపవాదు వేసి సెలవు రోజు అయిన ఆదివారం అర్ధరాత్రి పోలీస్ బలగాలతో జెసిబి లను పెట్టి కూల్చవలసిన అవసరం ఏమొచ్చిందని అడిగారు. నిజంగానే అయ్యన్నపాత్రుడు తప్పుచేసి ఉంటే పని దినాలో పట్టపగలు వచ్చి నోటీసులు ఇచ్చి పడగొట్టొచ్చు కదా అని అన్నారు అక్రమాలు, భూ దందాలు వైసిపీ నాయకులు చేస్తారని, ప్రతిపక్ష నాయకులపై దాడులు చేసి బెదిరించడం ఇదెక్కడి రాజ్యాంగమని కురిమిని లీలావతి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత కూల్చడం తప్ప కట్టింది ఒక్కటీ లేదని అన్నారు. భూ కబ్జా కోరల్లో వైసిపీ నాయకులు దందాలు చేస్తుంటే ప్రతిపక్ష నాయ కుల ఆస్తులపై దాడులు చేయడం సరైనది కాదని కురిమిన లీలావతి అన్నారు.



# 'స్పందన' కార్యక్రమం నిర్వహించిన అదనపు కమిషనర్ ఏ.వి.రమణి



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : సోమవారం జివిఎంసి ప్రధాన కార్యాలయంలో అదనపు కమిషనర్అవ్వారి వెంకట రమణి ''స్పందన'' కార్యక్రమంను ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం01.00 గంట వరకు వారి ఛాంబర్లో నిర్వహించారు.''స్పందన'' కార్యక్రమంలో స్వీకరించిన 52 ఫిర్యాదులు:''స్పందన'' కార్యక్రమంలో ప్రజల నుండి నేరుగా స్వీకరించిన ఫిర్యాదులు ఒకటవ జోనుకు 01, రెండవజోనుకు 12, మూడవ జోనుకు 09, నాలుగవ జోనుకు 07, అయిదవ జోనుకు 10, ఆరవ జోనుకు 02,ఎనిమిదవ జోనుకు 05, మెయిన్ ఆఫీసునకు 06, మొత్తము 52 ఫిర్యాదులు వచ్చాయి. వీటిలో పరిపాలనావిభాగానికి 05, రెవెన్యూ విభాగానికి 04, ప్రజారోగ్యానికి 07, టౌన్ ప్లానింగ్ కు 24, ఇంజినీరింగ్ కు 04,యుసిడి కి 07, హార్టికల్చర్ కు 01 ఫిర్యాదులు వచ్చాయి. వాటిని పరిశీలించి ఈ ఫిర్యాదులను 03 రోజులలోపరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అదనపు కమిషనర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జె.డి.(అమృత్) విజయ భారతి, ఎగ్జామినర్ ఆఫ్ అక్కౌంట్స్ వాసుదేవ రెడ్డి,డి.సి.(రెవెన్యూ) పి. నల్లనయ్య ఎ.డి.(హార్టికల్చర్) ఎం. దామోదర రావు, డిఇఒ శ్రీనివాస రావు,సెక్రటరి ఎం.వి.డి. ఫణిరాం, డి.పి.ఒ.లు విజయ లక్ష్మి, చంద్రిక, ఎఫ్.ఎ.ఎ.ఒ. మల్లికాంబ,పర్యవేక్షక ఇంజినీర్లు శివ ప్రసాద్ రాజు, కె.వి.ఎన్. రవి, వేణుగోపాల్, గోవింద రావు, టౌన్ ప్లానింగ్ఆఫీసర్లు, ఎసిపి లు తదితరులు పాల్గొన్నారు.

# సంపూర్ణ ఆరోగ్యానికి యోగా ఎంతో అవసరం



గాజువాక (విజయ భాను న్యూస్): ప్రజల సంపూర్ణ ఆరోగ్యానికి, ఒత్తిడి నివారణకు యోగా ఎంతో అవసరం అని జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.ఎస్. భాగ్య లక్ష్మి అన్నారు. స్థానిక మల్కాపురంలోని సెయింట్ ఆన్స్ కళాశాల ప్రాంగణంలో జరిగిన యోగా శిక్షణా కార్య క్రమంలో ఆమె మాట్లాడుతూ - వ్యక్తిత్వవికాసానికి, వ్యాధి నిరోధక శక్తికి యోగా అవస రమని అన్నారు. అనంతరం జాతీయ సేవా పథకం ప్రోగ్రాం అధికారులు వై. అనసూయాదేవి, ఎ. సంధ్యా రాణి నేతృత్వంలో యోగా శిక్షణ తరగతులు నిర్వహించబడ్డాయి. ఈ ... అధ్యాపకులు మరియు విద్యార్థినులు పాల్గొన్నారు. వీరందరిని సెయింట్ ఆన్స్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిస్టర్ ప్రేమ కుమారి, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సిస్టర్ జానీస్ అభినందించారు.

# ఐదేళ్లలోపు చిన్నారులకు ఫ్లూ వ్యాక్సిన్ అందించాలి

విశాఖపట్నం (విజయభాను న్యూస్) : ఇండియన్ అకాడమీ ఆఫ్ పీడియాట్రిక్స్ (ఐఏపీ) ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యుహెచ్ఓ)లు ఆరు నెలల నుంచి ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు వార్షిక ఇన్ఫ్లూయెంజా/ఫ్లూ వ్యాక్సినేషన్ను ఇవ్వాల్సిందిగా సూచిస్తున్నాయని ఓమ్ని ఆర్కె హాస్పిటల్ ఏపీ సెంట్రల్ ఐఏపీ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ కె రాధాకృష్ణ చెప్పారు.

సంవత్సరమంతటా పిల్లలు ఫ్లూ బారిన పడేందుకు ఎక్కువ అవకాశాలున్నాయని మరీ ముఖ్యంగా వర్షాకాలంతో పాటుగా శీతాకాలంలో ఈ అవకాశాలు మరింత ఎక్కువగా ఉంటాయన్నారు. ఆయా కాలాల ప్రారంభానికి ముందే చిన్నారులకు ఫ్లూ వ్యాక్సిన్ వేయించాల్సిందిగా ఓ మినీ ఆర్కే ఆసుపత్రి పలు అవగాహనా కార్యక్రమాలు చేపడుతుందన్నారు.

వ్యాక్సిన్ తీసుకున్న తరువాత రెండు వారాలకు గానీ వారిలో యాంటీబాడీలు అభివృద్ధి కావని...

ఈ కారణంగానే వర్షాకాలం లేదంటే శీతాకాలం ప్రారంభం కావడానికి కనీసం 2 నుంచి 4 వారాల లోపుగా వారికి వ్యాక్సిన్ అందించాలని సూచించారు.

## ఇళ్లు పట్టాలివ్వాలని
# సచివాలయంలో సీపీఎం ఆధ్వర్యంలో ధర్నా



అల్లూరి సీతారామరాజు జిల్లా అరకులోయ (విజయ భాను న్యూస్) : ప్రతిఇంట సీపీఎం లో భాగంగా వచ్చిన సమస్యలు పరిష్కారం చేయాలని సీపీఎం ఆధ్వర్యంలో పెదలబడు 3 పానిరంగిని సచివాలయంలో సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం మండల, పంచాయతీ నాయకులు పి.బాలదేవ్ ,హరి, జగన్నాథ్ మాట్లాడుతూ పెదలబడు పంచా యితీ పరిధిలో ఉన్నా లిట్టిగుడ, రవ్వలగుడ, ఆర్.డుంబ్రిగుడ గ్రామాల్లో ముత్తాతల కాలంనుండి ఇళ్ళు నిర్మించుకుని నివస్తున్న గిరిజనులకు ఇళ్ళు పట్టా లివ్వాలని,రాష్ట్ర ప్రభుత్వం ఓటియస్ పేరుతో 10వేలు కడితే పట్టాలిస్తామని గతం ప్రకటించిందని ప్రజలు ముక్కుముడిగా వ్యతిరేకించడంతో వెనక్కితగ్గిందని, కట్టకుండానే పట్టాలివ్వాలని, గతంలో ఈగ్రామల భూములు విద్యాలయల కోసం తీసుకున్నారని, ఇళ్ళు నిర్మించుకుని నివసిస్తున్న గిరిజనులకు ఇళ్ళు పట్టాలివ్వకపోవడం అన్యాయమని ఇల్లు పట్టాలు తక్షణమే ఇవ్వాలని డిమాండ్ చేస్తునమన్నారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కొర్రా లక్ష్మణ్, దామోదర్, దొన్ను,సద్దు, రాము, జయరాం తదితరులు పాల్గొన్నారు.

# 'హనీ జస్ట్ ఫ్రెష్' యాప్ ప్రారంభం



విశాఖపట్నం (విజయ భాను న్యూస్) : నాణ్య మైన ఉత్పత్తులను దళారీల ప్రమేయం లేకుండా నేరుగా వినియోగ దారులకు చేరువ చేయాలనే సదుద్దేశంతో ''హనీ జస్ట్ ఫ్రెష్'' యాప్ అందుబాటులోకి తీసుకు వచ్చినట్లు సన్ గ్రీన్ సీఈఓ కే.శృతి తెలిపారు. విశాఖలో నిర్వహించిన ఒక కార్యక్రమంలో ప్రముఖుల, ఉత్పత్తి దారుల సమక్షంలో ''హనీ జస్ట్ ఫ్రెష్'' యాప్ ప్రారంభించారు.ఈ సందర్భంగా శృతి తండ్రి చిత్రపటానికి పూల మాలవేసి నివాళులు అర్పించిన అనంతరం ఆమె మాట్లాడుతూ ఈ- కామర్స్ కు ప్రాచుర్యం పెరిగిన నేపథ్యంలో నాణ్యమైన వివిద ఉత్పత్తులను నేరుగా అందుబాటుధరల్లో వినియోగదారులకు అందచేస్తామని తెలిపారు.ఎటువంటి రసాయనాలు వాడకుండా సేంద్రీయ ఎరువులతో పండించిన వివిధరకాల పళ్ళు,కూరగాయలు తమ ''హనీ జస్ట్ ఫ్రెష్'' యాప్ లో కొనుగోలు చెయ్యవచ్చని తెలిపారు. వైద్య పరీక్షలు మరియు ఔషధాల సరఫరాదారులతో పాటు వివిధ విభాగాలకు చెందిన డిజిటల్ మార్కెటింగ్ వ్యక్తులు, రైతులు మరియు ఇంటిలో తయారు చేసిన సరఫరాదారులతో, విక్రేతలతో ప్లాట్ఫారమ్ రూపొందించినట్లు ఆమె తెలిపారు.నోబెల్ సీలింగ్ ఇన్ఫ్రా అండ్ డెకార్స్ అధినేత సునీల్ గరికిపాటి మాట్లాడుతూ సంప్రదాయబద్ధంగా పండించిన కూరగాయలతో పాటు పలువురు విక్రేతలతో రూపొందించిన యాప్ వినియోగదారులకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని తెలిపారు. తమ సంస్థ పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని హామీ ఇచ్చారు.హైదరాబాద్ కు చెందిన మై డ్రీం గ్రీన్ హోమ్ అధినేత నగునూరి రాకేష్ మాట్లాడుతూ సన్ గ్రీన్ సంస్థ రూపొందించిన ''హనీ జస్ట్ ఫ్రెష్'' యాప్ వినియోగదారులకు నాణ్యమైన ఉత్పత్తులు దళారీల ప్రమేయం లేకుండా నేరుగా లభిస్తాయని,యాప్ ప్రారంభించిన నిర్వహకులను అభినం దించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సరఫరా దారులు, విక్రేతలు వెంకట్,గ్రేస్, జయలక్ష్మి, గిరి,కే.ఎస్.ప్రకాష్,రవి అరిశెట్టి,మహేష్,లాస్య లు మాట్లాడుతూ తమ ఉత్పత్తులు నేరుగా వినియోగదారులకు అందచేసేలా యాప్ రూపొందించిన సన్ గ్రీన్ సంస్థకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పలువురు రైతులు,సరఫరాదారులు పాల్గొని తమ ఉత్పత్తులను ప్రదర్శించారు.సన్ గ్రీన్ సంస్థ సలహాదారు సురేష్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఇగ్నోలో ఘనంగా యోగా వేడుకలు

**- ఇగ్నో ప్రాంతీయ కేంద్రం ఆధ్వర్యంలో "ఎనిమిదవ అంతర్జాతీయ యోగా దినోత్సవ" వేడుకలు**
**- ముఖ్య అతిథిగా డా. ఆర్. తులసి రావు, సహాయ ఆచార్యులు, యోగా శాఖ, ఆంధ్రా యూనివర్సిటి**
**- యోగా దినోత్సవ విశేషాలతో ఫొటో ఎగ్జిబిషన్**



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : ఎనిమిదవ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు ఎం.వి.పి.కాలనీ లోని ఇందిరా గాంధీ జాతీయ సార్వత్రిక విశ్వవిద్యాలయం (ఇగ్నో) ప్రాంతీయ కేంద్రంలో ఈ రోజు ఘనంగా జరిగాయి. యోగా మహోత్సవ్ -2022 పురస్కరించుకొని యోగా దినోత్సవానికి ఒకరోజు ముందుగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి విశాఖపట్నం లోని ఆంధ్రా యూనివర్సిటి యోగా శాఖలో సహాయ ఆచార్యులు గా పనిచేస్తున్న డా. ఆర్. తులసి రావు ముఖ్య అతిథిగా విచ్చేసి "యోగా ద్వారా ఒత్తిడిని జయించడం" అనే అంశం పై ప్రసంగించారు. అధ్యక్షత వహించిన ప్రాంతీయ కేంద్ర సంచాలకులు డా. గోనిపాటి ధర్మారావు సభను ప్రారంభిస్తూ అంతర్జాతీయ యోగా దినోత్సవ ప్రాముఖ్యత వివరించడంతోపాటు, ఉద్యోగ జీవితంతో పాటు వ్యక్తిగత జీవితంలో ఎదురయ్యే పలు ఒత్తిడులను సమర్ధవంతంగా ఎదుర్కోవడానికి యోగా ఉపయోగపడుతుందన్నారు. ముఖ్య అతిధి డా. ఆర్. తులసి రావు ప్రసంగిస్తూ ప్రతి ఉద్యోగికి తన వ్యక్తిగత జీవితంతో పాటూ ఉద్యోగ భాద్యతల నిర్వహణలో పలు సవాళ్ళు ఎదురవుతూ ఉంటాయని, వాటిద్వారా మనస్సు, శరీరంపై ఎంతో ఒత్తిడి ఏర్పడి అనేక మానసిక శారీరక వ్యాధులకు కారణమవుతుందని, ప్రతిరోజు యోగా ద్వారా ఆ ఒత్తిడిని దూరం చేసుకునే ఉపాయాలు వివరించారు. కార్యక్రమంలో భాగంగా శరీరాన్ని, మనస్సును యోగా ద్వారా ఉత్తేజితం చేసుకునే మార్గాలను, దానికి ఉపకరించే కొన్ని ముఖ్యమయిన ఆసనాలను గూర్చి సోదాహరణంగా వివరించి, ఆ ఆసనాలను ఉద్యోగులతో వేయించారు. ఈ సందర్భంగా ప్రాంతీయ కేంద్రం ఆవరణలో యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఒక ఫొటో ఎగ్జిబిషన్ ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఇగ్నో ప్రాంతీయ కేంద్రం సహాయ రిజిస్ట్రారు శ్రీ. ఏ.ఎల్.పి.రావు , ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.

## జై జవాన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కిడ్నీ బాధితురాలుకి ఆర్థిక సహాయం

భీమునిపట్నం : గత కొంతకాలంగా విజయనగరం జిల్లాకు చెందిన తుపాకుల రాజేశ్వరి కిడ్నీ సమస్యతోబాధపడుతున్న విషయం తెలుసుకున్న జై జవాన్ పౌండేషన్ ఆధ్వర్యంలో పది వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఇదే స్ఫూర్తితో మరికొన్ని స్వచ్ఛంద సంస్థలు ని జై జవాన్ ఫౌండేషన్ సభ్యులు అడగ్గా స్వచ్ఛందసంస్థలు స్పందించి పదకొండు వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించగా 21 వేల ఆర్థిక సాయం బాధితురాలికి సభ్యులు ఆదివారం ఆమె ఇంటికి వెళ్లి అందించారు. ఫౌండేషన్ సభ్యులు ఆమెను ధైర్యంగా ఉండా లనీ చెప్పారు. ఈ కార్యక్రమంలో కుప్పా రాజశేఖర్, వైస్ ప్రెసి డెంట్ ముడసల శ్రీను, కుప్ప రామలక్ష్మి , కార్తీక్, కుప్ప అప్పారావు ,బంగార్రాజు శ్రీను, రాజ్ కుమార్, సంతోష్ ,లోకేష్ ,నర్సింగ్ రావు తదితరులు పాల్గొన్నారు.

# విజయభాను

## సంపాదకీయం

### రాష్ట్రపతిగా అనుభవం

రాజ్యాంగ ప్రజాస్వామ్య విలువలను, సమైక్యత, సమగ్రత, సార్వభౌమత్వంను కాపాడే వారే రాష్ట్రపతిగా వుండాలనేది అనుభవం. ఇప్పుడు కేంద్రం ఒత్తిళ్లు, బెదిరింపులతో ఫిరాయింపులతో నయానో భయానో సీట్లు కూడగట్టడం చాలా చోట్ల చూశాం. ఆ విధంగా వచ్చే ఎన్నికల తర్వాత సర్కారు ఏర్పాటుపై కూడా రాష్ట్రపతి నిర్ణయం కీలకమయ్యే అవకాశం వుండొచ్చు. లౌకిక శక్తులు తమ బలాన్ని చూపకపోతే ఆయన మరింత పాక్షికంగా వ్యవహరిస్తారనడంలో సందేహం లేదు. కనుకనే వీలైనంత వరకూ ప్రతిపక్షాలు ఒక ఉమ్మడి

అభ్యర్థిని నిలిపే ప్రయత్నం చేయవలసి వుంటుంది. పట్టు విడుపులతో అలాంటి పోటీ అభ్యర్థిని ఎంపిక చేయడానికి అనేక సంప్రదింపులు, కసరత్తు జరుగుతుంది.

వచ్చే జులై 18వ తేదీన కొత్త రాష్ట్రపతి ఎన్నిక జరుగుతుందని ఎన్నికల సంఘం షెడ్యూలు విడుదల చేసింది. దానికి ముందు నుంచే ఈ విషయమై పలు ఊహాగానాలు, వ్యూహాలు సాగుతూ వస్తున్నాయి. కేంద్రంలో మోడీ అధికారం లోకి వచ్చే సమయానికి ప్రణబ్ ముఖర్జీ రాష్ట్రపతిగా వుండేవారు. కాంగ్రెస్ వామపక్షాల మద్దతుతో ఎన్నికైనప్పటికీ ఆయన ప్రధాని నరేంద్ర మోడీతోనూ పేచీలు లేకుండా చూసుకున్నారు. మోడీ కూడా తనకు ఆయనపై ప్రత్యేక గౌరవమని చెబుతూ వచ్చారు. మరోసారి కూడా ఆయనను కొనసాగిస్తారనే వరకూ ఈ ఊహలు నడిచాయి. కాని అది జరగదని కూడా అందరికీ తెలుసు. ఎందుకంటే కేంద్ర ప్రభుత్వం మరీ ముఖ్యంగా ప్రధాని రాష్ట్రపతి ఎంపికలో పూర్తిగా తమ మనిషినే ఎంచుకుంటారు. భారత రాష్ట్రపతి పదవి బ్రిటిష్ రాణి వలె లాంఛనప్రాయమైనదిగా కనిపించినా ప్రత్యేక పరిస్థితులలో నిర్ణాయకంగా మారుతుంది. కాంగ్రెస్ గుత్తాధిపత్యం వున్నంత వరకూ ఈ విషయం పెద్దగా అర్థం కాలేదు గాని 1977లో ఎమర్జన్సీ తర్వాత కాంగ్రెసేతర ప్రభుత్వాలు మిశ్రమ ప్రభుత్వాలు ఏర్పడుతున్న కొద్దీ ఈ ప్రాధాన్యత మరింత పెరిగింది. ఇంకా వెనక్కుపోతే అసలు ఎమర్జన్సీ విధించడానికి అప్పటి రాష్ట్రపతి ఫకృద్దీన్ అలీ అహ్మద్ అంగీకరించడమే ఒక విపరీతం. కాంగ్రెస్ తరపున నిలబడిన నీలం సంజీవరెడ్డిని అంతకు ముందు పాత కాంగ్రెస్ వర్గం, స్వతంత్ర జనసంఘ్ వంటి పార్టీలు బలపర్చగా ఇందిరాగాంధీ ఆత్మప్రబోధానుసారం ఓటేయమని పిలుపునిచ్చి వి.వి.గిరి ని కమ్యూనిస్టుల సాయంతో గెలిపించారు. గిరి తర్వాత కాలంలో అత్యంత విధేయుడైన ఫకృద్దీన్‌ను తీసుకొచ్చారు. ఆయన నోరెత్తకుండా ఎమర్జన్సీ విధించి పరమ నిరంకుశ పాలనకు దస్కతుదారుడయ్యాడు. ఒక విధంగా ఆమె ఓటమికీ బాట వేశారు. ఆమెను ప్రజలు ఓడించి జనతా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత...మారిన పరిస్థితులలో అంతకుముందు ఓడిన సంజీవరెడ్డి...అందరి అభ్యర్థిగా ఏకగ్రీవంగా ఎన్నికైనారు. దేశంలో అలాంటి ఏకగ్రీవ ఎన్నిక అదొక్కటే. మిగిలిన రాష్ట్రపతులందరూ ఏవో పార్టీల నుంచి ఎవరో ఒక ప్రత్యర్థిని ఎదుర్కొని గెలవాల్సి వచ్చింది. కేంద్ర రాష్ట్రాలలో భిన్న పార్టీలు పాలించే పరిస్థితి పెరుగుతున్న కొద్దీ ఈ పోటీ ఆసక్తికరంగా మారుతున్నది. అయితే ప్రతిపక్ష అభ్యర్థి ఎప్పుడూ గెలవలేదు. దానికి రాష్ట్రపతి ఎన్నిక విధానం కూడా ఒక కారణం.

పదవిలో వున్న రాష్ట్రపతి దిగిపోయేలోగా కొత్త వారి ఎన్నిక జరగాలని రాజ్యాంగంలోని 62(1)వ అధికరణం నిర్దేశిస్తున్నది. అత్యున్నత స్థాయిలో ఎట్లాంటి శూన్యత వుండరాదనేది దీని ఉద్దేశం. రాష్ట్రపతి భారత దేశ సమగ్రతకూ సార్వభౌమత్వానికి ప్రతీక. రాజ్యాంగాధినేత. రామ్‌నాథ్ కోవింద్ పదవీ కాలం జులై 25తో ముగుస్తుంది గనక ఆ లోగానే 18న ఎన్నిక నిర్వహిస్తున్నారు. ఇది కూడా దేశంలోని వివిధ రాష్ట్రాలలో వారం రోజుల పాటు దశలవారీగా కొనసాగుతుంది. రాష్ట్రపతిని ఎంపిలు, ఎంఎల్‌ఎలు కలసి ఎన్నుకుంటారు. దీన్నే ఎలక్టోరల్ కాలేజీ అని పిలుస్తారు. ఇందులో ఎంపీల ఓటు విలువ ఎక్కువగా వుంటుంది. రాష్ట్రాలలో 1971 జనాభా ప్రాతిపదికన రాష్ట్రాల ఎంఎల్‌ఏ ఓటు విలువ నిర్ణయమవుతుంది. ఉదాహరణకు యు.పి లో అత్యధికంగా ఓటు విలువ 208 వుంటే సిక్కింలో ఆ విలువ ఏడు మాత్రమే. యు.పి లోని 403 మంది ఎంఎల్‌ఎల మొత్తం ఓట్లకు 83,824 విలువ అయితే సిక్కింలో 32 మంది ఎంఎల్‌ఎల ఓట్ల విలువ 224 మాత్రమే. దేశంలోని మొత్తం 4033 మంది ఎంఎల్‌ఎల ఓట్ల విలువ 5.43 లక్షల ఓట్లు. లోక్‌సభ లోని 543, రాజ్యసభ లోని 233 మంది సభ్యులకు కూడా ఎంఎల్‌ఎల సంఖ్యను బట్టి ఓటు విలువ నిర్ణయమవుతుంది. 5.43 లక్షల ఓటు విలువను మొత్తం 700 (అసలు సంఖ్య 776)తో భాగించి లెక్క కడతారు. అప్పుడు ఎంపీలు, ఎంఎల్‌ఎల ఓట్ల మొత్తం విలువ 10.86 లక్షలకు చేరుతుంది. ఈ ఎన్నికల కసరత్తులో బిజెపి ఎన్‌డిఏ మిగిలిన వారికంటే బాగా ఆధిక్యత కలిగివున్నా మెజార్టీకి దూరంగానే వుంది.

# 48వ వార్డులో నూతన విద్యుత్ దీపాలు

## హై టెన్షన్ విద్యుత్ తీగలు ఏర్పాటు చేసిన గంకల కవిత అప్పారావు

*- గుడ్ మార్నింగ్ గంకల పిర్యాదు ద్వారా నూతన విద్యుత్ దీపాల ఏర్పాటుకు శ్రీకారం చుట్టిన గంకల కవిత అప్పారావు*



కంచరపాలెం (విజయభాను న్యూస్) : గ్రేటర్ విశాఖ 48వ వార్డులో వార్డ్ కార్పొరేటర్, జీవీఎంసీ బీజేపీ ఫ్లోర్ లీడర్ గంకల కవిత అప్పారావు ఏర్పాటు చేసిన గుడ్ మార్నింగ్ గంకల కార్యక్రమంలో భాగంగా ఇటీవల అకాల వర్షాల కారణంగా కరెంటు తీగలు,విద్యుత్ దీపాలు మరమ్మతులకు గురి అయినవని పిర్యాదు మేరకు సోమవారం నాడు వార్డులో నూతన విద్యుత్ దీపాలు,నూతన కరెంటు తీగలను గంకల కవిత అప్పారావు నేరుగా ఏర్పాటు చేసారు.

ఈ సందర్భంగా గంకల కవిత అప్పారావు మాట్లాడుతూ గత కొద్దీ రోజులు క్రితం ఇటీవల అకాల వర్షాల కారణంగా కరెంటు తీగలు,విద్యుత్ దీపాలు మరమ్మతులకు గురి అయి ఇబ్బందులు ఎదురు కుంటున్నామని పిర్యాదు మేరకు పర్యటించి వార్డులో నూతన విద్యుత్ దీపాలు,విద్యుత్ తీగలు ఎక్కడ అవసరం ఉందొ సర్వే చేయించి నూతన విద్యుత్ దీపాలు,విద్యుత్ తీగలు ఏర్పాటు చేయమని సంబంధిత అధికారులకు విన్నవించుకోవడం జరిగిందని అన్నారు.ఈ సందర్భంగా సోమవారం నాడు వార్డులో నూతన విద్యుత్ దీపాలు,విద్యుత్ తీగలు ఏర్పాటు చేయడం జరిగిందని,గుడ్ మార్నింగ్ గంకల కార్యక్రమంలో వచ్చిన ఎటువంటి పిర్యాదు అయినా పరిష్కారం చూపుతామని గంకల హామీ ఇచ్చారు. పిర్యాదు అందిన వెంటనే గంకల వార్డ్ పర్యటన చేసి ప్రజా అవసరాలకు తగ్గట్టు విద్యుత్ దీపాలు,విద్యుత్ తీగలు ఏర్పాటు పై వార్డ్ ప్రజలు హర్షం వ్యక్తం చేసారు.



*శ్రీకాకుళం జిల్లా, మందస మండలం, భేతాలపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ పాతాలేశ్వరాలయం ప్రతిష్ట మరియు అభిషేకం కార్యక్రమంలో పార్టీ నాయకులతో కలిసి పాల్గొన్న మన రాష్ట్ర పశుసంవర్ధక పాడిపరిశ్రమాభివృద్ధి మరియు మత్సశాఖ మంత్రివర్యులు, కాకినాడ జిల్లా ఇంఛార్జ్ మంత్రి డా.సీదిరి అప్పలరాజు*

# 87వ వార్డ్ వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులకు నామినేటెడ్ పోస్టులలో సముచిత స్థానం కల్పించాలని వినతి



గాజువాక (విజయభాను న్యూస్ ): 87 వ వార్డు వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు ఆధ్వర్యంలో వైఎస్సార్ సీపీ పార్టీ నామినేటెడ్ పోస్టుల కొరకు గాజువాక వై ఎస్ ఆర్ సి పి ఇన్ చార్జ్ తిప్పల దేవన్ రెడ్డి కు బయోడేటా ఫారమ్స్ సోమవారం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైయస్సార్ సిపి పార్టీ స్థాపించిన నుండి పార్టీ అభ్యున్నతి కోసం పార్టీ పటిష్టత కోసం మొదటి నుండి పార్టీ జెండా మోసిన కార్యకర్తల సేవలను గుర్తించి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం నామినేటెడ్ పోస్టులను కేటాయించి పార్టీలో వారికి సముచిత స్థానం కల్పించడం పట్ల పార్టీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పార్టీ కోసం కష్టపడుతున్న వారిని గుర్తించి వివిధ శాఖలకు రాష్ట్ర, జిల్లాల వారిగా డైరెక్టర్లగా , చైర్మర్మన్లా నియమించింది. ఇప్పుడు నియోజకవర్గలలో ద్వితీయ శ్రేణి నాయకుల సేవలను కూడా గుర్తించి వారికి కూడా కమ్యూనిటీల పరంగా అలాగే వార్డు అధ్యక్షులుగా, సిటీ కార్యవర్గం లో దేవాలయాల చైర్మన్ లు, అధ్యక్షులు, ట్రస్ట్ మెంబెర్స్ ఇలా వివిధ నామినేటెడ్ పోస్టుల ద్వారా ప్రతి ఒక్కరికి సంపూర్ణమైన న్యాయం చేస్తోంది. ఇప్పుడు ఈ నామినేటెడ్ పోస్టులకు గాజువాక నియోజకవర్గంలో ,87వ వార్డ్ నుంచి మొదటి నుంచి పార్టీ కోసం కష్ట పడిన వారికి నామినేటెడ్ పోస్టులు వైఎస్ఆర్సిపి పార్టీ పదవులు సీనియర్ నాయకులకు కేటాయించాలని కోరుతూ బయోడేటా పత్రాలను దేవన్ రెడ్డికి అందజేయడం జరిగింది. పార్టీ కోసం కష్టపడే వారికి పార్టీ ఎప్పుడూ గుర్తించి వారికి తగు న్యాయం చేస్తారని దేవన్ రెడ్డి హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ 87 వ వార్డు వైసీపీ పార్టీ సీనియర్ నాయకులు ప్రగఢ వేణుబాబు, దుగ్గపు దానప్పలు, ముద్దపు దామోదర్, ప్రగడ శ్రీను , వాసు , బొండా గోవిందరాజులు మార్పు శేష్, ఎస్ ఈశ్వర్ రావు , డీ ఆప్పడు , ఎస్ పాపారావు, ప్రగడ రాము తది తరులు పాల్గొన్నారు.

## కవి సమయం

### శ్రీకృష్ణ దేవుడు

అదిగదిగో దేవుడు
శ్రీ కృష్ణ దేవుడు
సర్వ మంతా వున్నాడు.
పరమాత్ముని తలచుటయే పుణ్యమైన దినమని
ప్రతి దినము పరమావది మీరని
గోవర్ధన గిరినెత్తి-భయమన్నది పోగొట్టి
వెతలు మోత మోసిరి- ప్రజలు చెంత నిలిచిరి
క్షణమంత పిలుపుతో - సాయమెంతో వుందని
శ్రమజీవన సాధనలో - సర్వజీవ రాసివి;
కొరత లేని జీవనం - ప్రతి ప్రాణికి ప్రాప్తివి.
పాడగా పాటయందు
ఆడగా ఆటయందు
పనిపాటులు యందును
చిత్తం, శరణం అనుకొని
లేనిదంటు తీరెను
ఉన్నదెంతో యిచ్చెను
విశ్వమంత దివ్యము - దివ్యమైన తేజము.

కవిత రచన :
మజ్జి శ్యామసుందరరావు

## పంచాంగం

మాసం : జ్యేష్ఠ ; తిథి : అష్టమి రా.1.33; పూర్వాభాద్ర ఉ.10.10; సా.వ.7.41ల 9.16.


మంగళవారం 21-06-2022

a **మేషం** : ప్రవేట్ ఫైనాన్సులో మదుపు, వ్యక్తులకు రుణం ఇవ్వటం క్షేమం కాదు. మీ ఆలోచనలు, పథకాలు కార్యరూపం దాల్చుతాయి. భాగస్వామిక చర్చలు, సంప్రదింపులకు అనుకూలం. స్త్రీలకు ఆరోగ్యం పట్ల శ్రద్ధ అవసరం. శాస్త్ర రంగాల వారికి పరిశోధనలు, ప్రయోగాలకు మంచి గుర్తింపు లభిస్తుంది. మీ వాహనం, విలువైన వస్తువులు జాగ్రత్త. గృహ నిర్మాణాలు, మరమ్మతులకు అనుకూలం. b **వృషభం** : విద్యార్థులు మానసికంగా స్థిమితపడతారు.ఉద్యోగస్తులు సమర్థంగా పనిచేసి పై అధికారులను మెప్పిస్తారు. ఒక కార్యం నిమిత్తం ఆకస్మికంగా ప్రయాణం చేస్తారు. స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల వారికి పురోభివృద్ధి కానవస్తుంది. c **మిథునం** :ఎల్ఐసి, పోస్టల్ ఏజెంట్లు, రిప్రజెంటేటివ్‌లు టార్గెట్‌లను అధిగమిస్తారు. ఉపాధ్యాయులకు, రిప్రజెంటేటివ్‌లకు సదవకాశాలు లభిస్తాయి. స్త్రీలకు ఆరోగ్యంలో అధికమైన జాగ్రత్త అవసరం. d **కర్కాటకం** : స్థిరాస్తుల అమ్మకానికై చేయు యత్నాలు వాయిదాపడతాయి.ఉద్యోగస్తులకు అధికారులతో అప్రమత్తత అవసరం. విద్యార్థులకు మిత్రబృందాలు, వ్యాపకాలు అధికం కాగలవు. దీర్ఘ కాలికంగా వేధిస్తున్న సమస్యలు పరిష్కాం´మవుతాయి. అంతగా పరిచయం లేని వ్యక్తులకు దూరంగా ఉండటం మంచిది. e **సింహం** : విద్యార్థులు మానసికంగా స్థిమితపడతారు. దంపతులకు ఏ విషయంలోను పొత్తు కుదరదు. వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా సాగుతాయి. గృహమార్పు యత్నం అనుకూలిస్తుంది. స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల వారికి పురోభివృద్ధి కాన వస్తుంది. f **కన్య** : ధనసహాయం చేసే విషయంలో అప్రమత్తత అవసరం. దైవ దర్శనాలలో ఇబ్బందులను ఎదుర్కొంటారు. ఉద్యోగస్తులు ఓర్పు, నేర్పుతో విజ యాన్ని సాధించగలరు. మధ్యవర్తిత్వం వహించటం వల్ల మాటపడక తప్పదు. మార్కెటింగ్ రంగాల్లో ఒత్తిడి పెరుగుతుంది. పాత వస్తువుల వల్ల ఇబ్బం దులు తలెత్తుతాయి. g **తుల** : నిరుద్యోగులు చేపట్టిన ఉపాధి పథకాల్లో నిల దొక్కు కుంటారు. జీవితభాగస్వామి ద్వారా ఆర్థిక లాభం పొందుతారు. చిన్నతరహా పరిశ్రమలు, చిరు వ్యాపారులకు సామాన్యం. ప్రముఖుల కలయిక వల్ల ఆశించిన ఫలితం ఉంటుంది. నిర్మాణ పనుల్లో కాంట్రాక్టర్లు, బిల్డర్లకు స్వీయ పర్యవేక్షణ ముఖ్యం. h **వృశ్చికం** : దీర్ఘకాలిక రుణాలు తీరుస్తారు. మీ ఆంతరంగిక విషయాలు గోప్యంగా ఉంచండి. ప్రేమికుల అత్యుత్సాహం అనర్థాలకు దారి తీస్తుంది. రావలసిన ధనం వసూలు కావటంతో మీ ఆలోచనలు పలు విధాలుగా ఉంటాయి. కొంతమంది మీ నుంచి ధనం లేక ఇతరత్రా సహాయం అర్థిస్తారు. ముఖ్యుల రాకపోకలు అధికం అవుతాయి. i **ధనుస్సు** : వృత్తి వ్యాపారులకు అన్నివిధాలా అనుకూలం. కీలకమైన సమస్యలు పరిష్కారం కావటంతో మీలో కొత్త ఉత్సాహం కనిపిస్తుంది. కుటుంబీకుల కోరికలు తీరుస్తారు. చేపట్టిన పనులు ఆశించినంత చురుకుగా సాగవు. భాగస్వామిక చర్చల్లో మీ అభిప్రాయాలకు ఆమోదం లభిస్తుంది. ఉద్యో గస్తులు కొత్త బాధ్యతలు స్వీకరిస్తారు. j **మకరం** : ఒక కార్యం నిమిత్తం ప్రయా ణం చేస్తారు. పత్రికా సంస్థలలోని వారికి ఊహించని సమస్య లెదురవుతాయి. దంప తుల మధ్య చిన్న చిన్న కలహాలు, చికాకులు తప్పవు. కోర్టు వ్యవహారాల్లో కొంత పురోగతి కనిపిస్తుంది. డాక్టర్లు అరుదైన చికిత్సలు విజయవంతంగా పూర్తిచేస్తారు. సభలు, సమావేశాల్లో చురుకుగా పాల్గొంటారు. k **కుంభం** : దీర్ఘకాలిక రుణాలు తీరుస్తారు. మీ ఆంతరంగిక విషయాలు గోప్యంగా ఉంచండి. ప్రేమికుల అత్యుత్సాహం అనర్థాలకు దారితీస్తుంది. రావలసిన ధనం వసూలు కావటంతో మీ ఆలోచనలు పలు విధాలుగా ఉంటాయి. L **మీనం** : విద్యార్థులు మానసికంగా స్థిమితపడతారు. దంపతులకు ఏ విషయంలోను పొత్తు కుదరదు. వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా సాగుతాయి. గృహమార్పు యత్నం అను కూలిస్తుంది. స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల వారికి పురోభివృద్ధి కానవస్తుంది. అయినవారితో ఉల్లాసంగా గడుపుతారు. నిరుద్యోగులకు ఉపాధి పథకాల పట్ల ఆసక్తి పెరుగుతుంది. ఆలయాలను సందర్శిస్తారు.

# రాజసం ఉట్టిపడే రాతి నిర్మాణాలు

## సంకీర్తన

త్రికుటేశ్వరాలయం



సూర్యాపేటకు తొమ్మిది కిలోమీటర్ల దూరంలో ఉన్న పిల్లలమర్రిలో కాకతీయుల కాలంలో జీవం పోసుకున్న దేవాలయాలు, శిల్పకళా సంపద.. భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలు ఉట్టిపడేలా కళ్లకు కట్టినట్లుగా కనిపిస్తున్నాయి. బౌద్ధ మతానికి సంబంధించిన ప్రతిమలను, జీవిత ఘట్టాలను, జ్ఞానోదయ చిత్రాలతోపాటు శాంతి చిహ్నాలు తదితర సన్నివేశాలు, ఆరామ కుడ్యాలపై ఎంతో అద్భుతంగా చెక్కబడ్డాయి. బౌద్ధ శిల్పకళలో సహజ సుందర దృశ్యాలకు, పశు పక్షాదులకు కూడా స్థానం లభించింది. అయితే మత ప్రచారానికి తోడ్పడే విధంగా అది రూపాంతరం చెందింది. ఉత్తర దక్షిణ శిల్పకళా సంస్కృతుల సమ్మేళనంతో కొత్త తరహా శిల్పకళను ఇక్కడ ప్రవేశపెట్టిన ఘనత కాకతీయులకే దక్కింది. క్రీ.శ.1000 నుంచి 1324 వరకు కాకతీయరాజులు ఆంధ్రదేశాన్ని పరిపాలించారు. ఇదే కాలంలో వారి సామంతులుగా, మాండలికులుగా నల్లగొండను పాలించిన రేచర్ల వంశస్థులు ఈ తరహా శిల్పాలను ఆదరించారు. వీటిలో భాగంగానే పిల్లలమర్రి, పెన్‌పహాడ్ మండలం నాగులపాటి అన్నారం గ్రామాల్లో నిర్మించిన దేవాలయాలు శిల్పుల మేధాశక్తి, కళలకు ప్రతీకలుగా చెప్పవచ్చు. ఒకవైపు కాకతీయ సామ్రాజ్య సంరక్షణకు యుద్ధాలు చేస్తూనే మరోవైపు శిల్పకళను ప్రోత్సహించడం వారి బహుముఖ ప్రజ్ఞాపాటవాలకు నిదర్శనం. ఆనాటి శిలలపై నగ్న దృశ్యాలు, సౌందర్య కుసుమాలు తదితర దర్పణంలాంటి చెక్కడాలు కళ్లను మైమరిపిస్తాయి.

**త్రికుటేశ్వరాలయం**

పిల్లలమర్రి గ్రామం ఉన్న త్రికుటేశ్వరాలయాన్ని కాకతీయుల రాజు అయిన రేచర్ల నామిరెడ్డి క్రీ.శ.1202లో నిర్మించారు. దుందుభి నామ సంవత్సరం చైత్రశుద్ధ ఏకాదశి శనివారం నాడు రాజు తన పేర నామేశ్వరలింగం ప్రతిష్ఠించి పూజాధికారులకు, దూపదీప నైవేద్యాలకు భూదానం ఇచ్చారు. ఈ విషయం వివరిస్తూ అక్కడ శాసనం కూడా రాయించారు. అదే ఆలయంలో మూడు శివాలయాలు ఏర్పాటు చేశారు. నామిరెడ్డి పేరు మీద నామేశ్వరాలయం మొదటిది కాగా, రాజు తన తల్లి పేరు మీద కాచేశ్వర, తండ్రి పేరున కామేశ్వర లింగాలను దేవాలయంలో ప్రతిష్ఠించాడని శాసనంలో ఉంది.

**దేవాలయాలతోపాటు పెద్దచెరువు**

పిల్లలమర్రిలో శిల్పకళా సంపద ఉట్టిపడే దేవాలయాలే కాదు.. త్రికుటేశ్వరాలయానికి అతి సమీపంలో పెద్ద చెరువు కూడా ఉంది. మూసీ నదిలో నీళ్లున్నంత కాలం ఆ చెరువులో జలకళ ఉట్టిపడుతుంది. **800 ఏళ్ల నాటి బావి**

ఎరుకేశ్వరాలయ ఆవరణలో 800 సంవత్సరాల క్రితం బేతిరెడ్డి భార్య ఎరుకసాని తాగునీటి కోసం తవ్వించిన బావి ఇప్పటికీ ఉంది. ఎంతటి వర్షాభావ పరిస్థితులు నెలకొని కరువు వచ్చినా ఆ బావిలో నీరు ఇంకిపోలేదని గ్రామస్తులు చెబుతున్నారు.

**త్రికుటాలయంలో ఆసక్తికరమైన నంది**

త్రికుటేశ్వరాలయంలో శివలింగాలను కాపాడేందుకు రేచర్ల నామిరెడ్డి నంది విగ్రహాన్ని చేశారు. ఆ నంది మూడు శివలింగాలను కాపాడుతున్నట్లు అనిపిస్తుంది. మూడింటిలో ఏ శివలింగం ముందు నిలబడి చూసినా నంది దాని వైపే చూస్తునట్లుగా కనిపిస్తుంది. అక్కడకు వచ్చే భక్తులు మూడు లింగాలను దర్శించుకొని వెళ్తుంటారు.



## కొండిబ పంచాయతీలో ఉపాధి హామీ పనుల
## సామాజిక తనిఖీ గ్రామ సభ



అనంతగిరి (విజయభాను న్యూస్) : జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద గత రెండు సంవత్సరాల కాలంలో చేపట్టిన పనులకు పంచాయతీ సర్పంచ్ పంచాడి. పున్నమ్మ ఆధ్వర్యంలో క్షేత్రస్థాయి భౌగోళిక పరిశీలన కార్యక్రమం గత 10 రోజుల నుంచి తనిఖీలు జరిగాయి. 2020 21. ఆర్థిక సంవత్సరం లో గాను సుమారుగా రూ.కోటి 35 లక్షల89 వేలు ఉపాధి హామీ పథకం పనులు చేసి ఉన్నారు. టేర్ర సింగ్ ,నీటి నిల్వ కాలువలు ఇతర పనులు ద్వారా ఉపాధి హామీ వేతన ధరలకు వేతనాల రూపంలో చెల్లించి యున్నారు.2021. 22 ఆర్థిక సంవత్సరంలోనూ సుమారుగా రూ. కోటి 24 లక్షల 54 వేల ఆరు వందలు ఉపాధి హామీ వేతనం ధరలకు వేతనం చేసి ఉన్నారు. ఈ గ్రామసభ కార్యక్రమంలో డి ఆర్‌పి.రవిబాబు మాట్లాడుతూ గత రెండేళ్లలో జరిగిన పనులపై గ్రామాల్లో తనిఖీలు అనంతరం గ్రామ సభలో గుర్తించిన అంశాలు వెల్లడించారు. మండల ఏపీవో అర్జున్ మాట్లాడుతూ ఉపాధిహామీ జాబ్ కార్డు దారులు ప్రతి ఒక్క కుటుంబానికి ప్రభుత్వం వందరోజుల పని కల్పిస్తుందని, వలస కార్మికులు నివారణ చేపట్టాలని, మరో రెండు మూడు నెలల్లో మొక్కలు పంపిణీ చేస్తామని వాటికోసం ఫీల్డ్ అసిస్టెంట్, టెక్నికల్ అసిస్టెంట్ లలో కార్యచరణ జరుగుతుందని దీనిని అందరూ సద్వి నియోగం చేసు కోవాలని తెలియ పరిచారు. ఈ కార్య క్రమంలో పంచాయితీ సచి వా లయం సిబ్బంది దామోదర్, స్వరూప, నాగేష్, భానుమూర్తి, మోహన్, ఫీల్డ్ అసిస్టెంట్లు లవకుశ, భవాని శంకర్ , గ్రామ వాలంటీర్లు, మేట్లు, ఉపాధి హామీ వేతనదారులు గ్రామ స్తులు పాల్గొన్నారు.

## టీడీపీ నేతలని టార్గెట్ చేస్తే బయపడతారని అనుకుంటే పొరపాటే
### టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు



భీమునిపట్నం(విజయభాను న్యూస్): రాజకీయాలు చేస్తూ, , 40 వసంతాలు పూర్తిస్తాయి రాజకీయాల్లో ఉంటూ మచ్చలేని నేతగా పేరున్న అయ్యన్న పాత్రుడు కుటుంబం భూ ఆక్రమణలు చేసిందా అని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, గంటా నూకరాజు ప్రభు త్వాన్ని ప్రశ్నించారు. స్థానిక టీడీపీ కార్యా లయంలో గంటా నూకరాజు మాట్లా డుతూ వై సిపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గర నుండి ఆరాచకాలకు కేరాఫ్ అడ్రస్ గా మారిందని దుయ్య బట్టారు. తప్పులు వారే చేస్తారు అక్రమ హౌస్ అరెస్టులను ప్రతిపక్ష నాయకులను చేస్తారని అన్నారు. అయ్యన్న పాత్రుడు ఇంటి ప్రహరీ గోడ నిర్మాణం పడగొట్టి, ఉదయాన్ని టి డి పి నాయకులను అక్రమ అరెస్టులు చేశారని, ఇదేనా ప్రజా స్వామ్యమని ప్రశ్నించారు. ప్రజా ధనంతో నిర్మించిన ప్రజావేదిక దగ్గర నుండి నేడు మాజీ మంత్రి, టి డి పి పొలిట్ బ్యూరో సభ్యులు చింత కాయల అయ్యన్న పాత్రుడు ఇంటి ప్రహరీ గోడ పడగొట్టే వరకు వైసిపీ ప్రభుత్వ తీరు మారలేదని అన్నారు. ప్రతిపక్ష నాయకులను ముఖ్యంగా ప్రజలతో మమేకమైన నేతలను టార్గెట్ చేస్తే బయపడతారని అనుకుంటే పొరపాటని, ఇలాంటి ద్వంద్వ వైఖరి అవలం బిస్తున్న రాజకీయాలను టి డి పి ఎన్నో చూసిందని గంటా నూకరాజు అన్నారు. కూలగొట్టడం తప్ప కట్టడం చేతకాని పనికిమాలిన ప్రభుత్వం వైసిపీ ప్రభుత్వమని అన్నారు. నిజంగా అయ్యన్న పాత్రుడు భూ ఆక్రమణకు పాల్పడితే ముందుగా నోటీసులు ఇవ్వాలని, ఎటువంటి సమాచారం లేకుండా ఇలా చేయడం సిగ్గుచేటని అన్నారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత విశాఖపట్నం నాశనం అయిందని భూ కబ్జా కోరల్లో వైసిపీ నాయకులు ఉంటే ప్రతిపక్ష నాయకులపై నిందలు వేయడం, వారి ఆస్తులను టార్గెట్ చేయ డం సరికాదని అన్నారు. రాష్ట్రాన్ని మరో బీహార్ లా తయారు చేస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రతిపక్ష నాయకులపై దాడులు ఆపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టి డీ పి నాయకులు కాసరపు నాగరాజు, మారోజు సంజీవ కుమార్, కనకల అప్పలనాయుడు, సంకురుబుక్త జోగా రావు, కొక్కిరి అప్పన్న, వియ్యపు పోతురాజు, జల గడుగుల మురళి, వాసుపల్లి వంశీ, తదితరులు పాల్గొన్నారు.

## 23న శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి
## ఆలయ పునః ప్రతిష్ఠ మహోత్సవము



అన్నవరం (విజయభాను న్యూస్) : శ్రీశ్రీ వల్లీదేవసేనా సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి దేవస్థానం. అన్నవరం కాకినాడ జిల్లా 22/06/2022 అనగా జ్యేష్ఠ బహుళ నవమి బుధవారం శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి ఆలయ పునః ప్రతిష్ఠ మహో త్సవము సంధ ర్భంగా ఆ రోజు తెల్లవారు జామున 4గంట లకు స్వామివారికి పంచా మృత అభిషేకం మరియు 9 గంటలకు కృత్తిక నక్షత్ర మంత్ర జపములు ఆయుష్య హోమం శ్రీసుబ్ర హ్మణ్య హవణము 12 గంటలకు పూర్ణా హుతి. అనంతరం తీర్థ ప్రసాద వితరణ జరుగును కావున ఆసక్తి ఉన్న భక్తులు ఈ కార్యక్రమములలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కాగలరు అని ఆలయ కమిటీ సభ్యులు తెలియజేశారు.

## విశాఖపట్నంలో నూతన అవుట్లెట్ను
## ప్రారంభించిన బార్బెక్యూ నేషన్


విశాఖపట్నం(విజయభాను న్యూస్) : బార్బెక్యూ నేషన్ ఈరోజు సుందరమైన విశాఖపట్నంలో 3వ అవుట్లెట్ను మరియు ఆంధ్రప్రదేశ్లో 6వ అవుట్లెట్ను ప్రారంభించింది. విశాలమైన ఈ అవుట్లెట్ 120 మంది వ్యక్తులకు వసతి కల్పిస్తుంది. కార్పొరేట్ లంచ్లను హోస్ట్ చేయడానికి మరియు కుటుంబ సమావేశాలను నిర్వహించడానికి ఇది సరైన రెస్టారెంట్. ఈ అవుట్లెట్ యొక్క అందమైన అలంకరణ అందరి సౌందర్య అభిరుచులకు సరిపోతుంది. ఈ ప్రారంభ వేడుకకు ప్రముఖ టాలీవుడ్ నటి అర్చన శాస్త్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా హోప్ ఫర్ లైఫ్ ఫౌండేషన్ యొక్క పిల్లలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బార్బెక్యూ నేషన్ హాస్పిటాలిటీ లిమిటెడ్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ ఫైజ్ అజీమ్ మాట్లాడుతూ, విశాఖపట్నంలో 3వ ఔట్లెట్ను, ఆంధ్రప్రదేశ్లో 6వ ఔట్లెట్ను ప్రారంభించడం సంతోషంగా ఉంది. శ్రీమతి అర్చన ఈ సందర్భాన్ని మాతో పంచుకున్నందుకు మేము చాలా సంతోషిస్తున్నాము. రుచికరమైన బఫే యొక్క విస్తృత శ్రేణి ప్రతి ఒక్కరి అభిరుచులను సంతృప్తి పరుస్తుంది'' అని తెలిపారు. ఆకర్షణీయమైన బఫే శ్రేణి ఇప్పుడు అందరికీ అందుబాటులో ధరలో ఉంది. బార్బెక్యూ నేషన్లోని ఈట్-ఆల్-యు-కెన్ బఫే శాఖాహారం మరియు మాంసాహార స్ప్రెడ్లలో అనేక రకాల వంటకాలను అందిస్తుంది. స్టార్టర్స్ కోసం, మాంసాహారులు ప్రసిద్ధ కల్మీ ముర్గ్ టిక్కా, చిల్లీ గార్లిక్ రొయ్యలు, తందూరి టాంగ్డీ, మటన్ సీక్, చికెన్ రెస్టారెంట్లోని కుల్ఫీల విస్తృత శ్రేణి అతిథులను లాలాజలం చేస్తుంది. ఈ కుల్ఫీలను వివిధ రుచులను ఒకదానితో ఒకటి కలపడం ద్వారా చాలా ఇష్టపడే డెజర్ట్ యొక్క విభిన్న కలయికలను సృష్టించవచ్చు.

## సత్యదేవుని నిత్యాన్నదాన ప్రధకానికి
### రూ.1,00,000/- విరాళం



అన్నవరం (విజయభాను న్యూస్) : కాకినాడ జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి దేవ స్థానంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పధకానికి హైదరాబాదు కొత్తపేట కు చెందిన నల్లమిల్లి.చంద్ర శేఖర్ రెడ్డి రూ.1,00,000/- విరాళమును దేవస్థానం కార్యనిర్వహణాధికారి వి.త్రినాధరావు,ఛైర్మెన్ ఐ.వి.రోహిత్ లకు అందజేసి ప్రతీ సంవత్సరం దీనిపై వచ్చు వడ్డీతో అశ్వయుజ బహుళ ఏకాదశి నాడు నల్లమిలి.ఉమేష్ రెడ్డి పేరున అన్నదానం జరిపించవలసిందిగా కోరారు.ఈ సందర్భంగా దాతలను దేవస్థానం ఈవో,ఛైర్మన్ లు అభినందించారు.

## సీఎం జగన్ కి రుణపడి ఉంటాం
### - చిత్రపటానికి పాలాభిషేకం చేసిన డీఎస్సీ 98 క్వాలిఫైడ్ అభ్యర్థులు



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : ఇరువై నాల్గేళ్ళగా ఉద్యోగం కోసం ఎదురు చూస్తు డి.ఎస్.సి 98 అభ్యర్థుల ఆకాంక్షను సీఎం వైయస్ జగన్ మోహన్ రెడ్డి నెరవేర్చారని వై.ఎస్.ఆర్.టి.ఎఫ్ అధ్యక్షుడు చిలుకు శ్రీనివాసరావు అన్నారు. సీఎం కి కృతజ్ఞతలు తెలియజేస్తూ జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి డీఎస్సీ 98 అభ్యర్థులు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ పాదయాత్రలో ఇచ్చిన మాటకు కట్టుబడి డీఎస్సీ 98 అభ్యర్థుల ఫైలుపై సంతకం చేశారన్నారు. అభ్యర్థులు మాట్లాడుతూ సీఎం జగన్మోహన్ రెడ్డికి జీవితకాలం రుణపడి ఉంటామని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో క్వాలిఫైడ్ అభ్యర్థులు పి. అప్పలరాజు, కే రమణ, పైడా మురళి, శ్రీనివాసరావు, ఆర్ సీతయ్య దొర, కే ఎల్ శ్రీనివాస్, బి.అప్పారావు, దువ్వాడ అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యన్నపాత్రుడు ఇంటిపై దాడిని ఖండిస్తున్నాం
### టీడీపి నాయకులు మేరుగు బాపునాయుడు



అచ్యుతాపురం (విజయభాను న్యూస్) : మాజీ మంత్రి, టీడీపి సీనియర్ నాయకులు అయ్యన్నపాత్రుడు ఇంటి ప్రహరీ గోడను అక్రమంగా కూల్చేవేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు పూడిమడక టీడీపి సీనియర్ నాయకులు మేరుగు బాపునాయుడు, అనకాపల్లి జిల్లా టిఎన్ టియుసి ప్రధాన కార్యదర్శి పొన్నమల్ల కొండబాబు అన్నారు. అయ్యన్నపాత్రుడు ఇంటిపై దాడిని నిరసిస్తూ వారి కుటుంబాన్ని పరామర్శించేందుకు సోమవారం అయ్యన్న స్వగృహానికి వెళ్లి అయ్యన్న తనయుడు విజయ్ ని కలిసి ఇంటిని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం గురించి ప్రశ్నిస్తే ఇంటి ప్రహరీ గోడలను కూల్చి వేయడం, దాడులకు పాల్పడడం, కక్ష సాధింపు చర్యలకు పూనుకుంటారా అని ప్రశ్నించారు.

మూడేళ్ల తర్వాత అయ్యన్న పాత్రుడు ఇల్లు అక్రమ నిర్మాణమని గుర్తొ చ్చిందా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మెరుగు మహేష్, మల్లీ పోలయ్య, కొవిరి దుర్గారావు తదితరులు ఉన్నారు.



**తెలుగుదేశం పొలిట్ బ్యూరో సభ్యులు గౌరవనీయులు శ్రీ చింతకాయల అయ్యన్నపాత్రుడు ఇంటిని అన్యాయం గా కూల్చేయడాన్ని నిరసిస్తూ సోమవారం అయ్యన్నపాత్రుడుకి సంఘీభావం తెలిపేందుకు బయలుదేరి వెళ్లుచున్న 27వ వార్డ్ కార్పొరేటర్ గొలగాని వీరారావు బుజ్జి ని తాళ్లపాలెం వద్ద అరెస్ట్ చేసి కశింకోట పోలీస్ స్టేషన్ కి తరలించారు. ఆయన వెంట 27వ వార్డ్ టీడీపీ ప్రధాన కార్యదర్శి పీ. లక్ష్మి శివప్రసాద్, తెలుగుయువత నాయకులు రాపర్తి తాతబాబు, బెహరా ఆశిష్ తదితరులు వున్నారు.**

## యోగా డే పురస్కారం వచ్చినందుకు సంతోషం

భీమునిపట్నం : 2022 అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రజా పిత బ్రహ్మకుమారి ఈశ్వరీయ విద్యాలయం ఆధ్వర్యంలో యోగా ద్వారా ఉచిత సేవలు అందిస్తున్న వివిద సంస్థలలోని వ్యక్తులను గుర్తించి వారిని సన్మానించారు. ఇందులో భాగంగా భారత స్వాభిమాన్ ట్రస్ట్, పతంజలి యోగ సమితి సంస్థ ద్వారా చేసిన సేవలను గుర్తించి ఆదివారం ఆర్కే బీచ్ లోని ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరీయ విద్యా లయ కార్యాలయంలోతనను సన్మా నించినట్లు టి.ఎస్.వి ప్రసాదరావు తెలిపారు. స్థానిక విలే కరులతో ఆయన మాట్లాడుతూ ఆధ్యాత్మిక ధ్యానానికి ప్రముఖ మైనటువంటి ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరయ్య విద్యాలయం వారు తనను గుర్తించటం చాలా ఆనందంగా ఉందని చెప్పారు. తద్వారా తనకు బాధ్య తలు ఇంకా పెరిగాయని తెలిపారు. పతం జలి యోగ సంస్థ ద్వారా ఇంకా ఎక్కువ ప్రదే శాల్లో ఉచిత శిక్షణ శిబిరంలు ఏర్పాటు చేసి ఇంకా ఎక్కువ మందికి శిక్షణ ఇస్తామని అన్నారు.

## సీతపాడు గ్రామంలో
## పిడుగు పడి జన్ని మలక అనే వ్యక్తి కోమాలోకి....




అనంతగిరి (విజయభాను న్యూస్) : భీంపోలు పంచాయితీ సీతపాడు గ్రామంలో చర్చి దగ్గర మూడు గంటల ప్రాంతంలో పిడుగు పడింది సమీపములో ఇంటిలో ఉన్న జన్ని మలకి 24, కోమాలోకివెళ్ళిపోయాడు,భీమవరం పిహెచ్ సీకు తీసుకువెళ్లగా అక్కడనుంచి ఎస్.కోట ప్రభుత్వ ఆసుపత్రికి పంపించగా ప్రస్తుతం చికిత్స పొందుతున్నారు,

## రాజకీయ కక్ష సాధింపు చర్యలు కోసమే
### వైకాపా ప్రభుత్వం ఇటువంటి తప్పుడు నిర్ణయాలు తీసుకుంటుంది



ఆనందపురం (విజయభాను న్యూస్): మాజీ మంత్రి చింత కాయల అయ్యన్న పాత్రుడు ఇంటి ప్రహరీ గోడను కూల్చి వేయడం అప్రజాస్వామికమని భీమిలి మాజీ ఏఎంసీ చైర్మన్ కోరాడ నాగభూషణ రావు అతని తనయుడు వేములవలస ఉప సర్పంచ్ కోరాడ నవీన్ జ్ఞానేశ్వర్ లు ఖండిం చారు. 40 సంవత్సరాల రాజకీయ అనుభవం ఉండి ఎక్కడ మచ్చ లేని నాయకుడిగా పేరొందిన అయ్యన్న ఇంటిని టార్గెట్ చేయడం సమంజసం కాద న్నారు. కేవలం రాజకీయ కక్ష సాధింపు చర్యలు కోసమే వైకాపా ప్రభు త్వం ఇటువంటి తప్పుడు నిర్ణయాలు తీసు కుం టుందని పేర్కొన్నారు. ప్రతిపక్ష నాయ కులను ముఖ్యంగా ప్రజలతో మమేకమైన నేతలను టార్గెట్ చేస్తే క్యాడర్ అంతా భయపడతారని అనుకుంటే పొర పాటేనని ఇలాంటి దుశ్చర్యలు ఇకనైనా మాను కోవాలని వారు సూచించారు. లేదంటే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

# మెడికల్ క్యాంపు లో 101 మందికి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ



భీమునిపట్నం(విజయభాను న్యూస్): స్థానిక కలిగొట్ల స్నిగ్ధ శ్రీదేవి ఫౌండేషన్ ఆధ్వ ర్యంలో నిర్వహించిన ఉచిత హోమియో మెడికల్ క్యాంపు లో 101 మందికి పరీక్షలు నిర్వహించి ఉచితంగా హోమియో మందులు ఇచ్చినట్లు ఫౌండేషన్ చైర్మన్ కలిగొట్ల శ్రీరామ్ తెలిపారు ఈ మెడికల్ క్యాంపు లో వైద్యులు టి. జగన్నాథరావు, టి.జె మోహన్ లు పరీక్షలు నిర్వ హించి ఉచితంగా హోమియో మందులు అంద జేశారని. తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతి నిధులు కె.ఎస్.ఎన్.మూర్తి, కె. చంద్రశేఖర్, కె.వి భానోజీరావు, కె. శ్రీనివాసరావు, ఫౌండేషన్ సభ్యులు అశోక్, వి. లక్ష్మణరావు, తదితరులు పాల్గొన్నారు.

# అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వం ధ్యేయం

## గడపగడపకు కార్యక్రమంలో ఎమ్మెల్యే అధీప్‌రాజ్




పరవాడ (విజయభాను న్యూస్) : పరవాడ మండలం భరణికం పంచాయతీ పరిధి నుండి ప్రారంభమైన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ఘనంగా నిర్వహిం చడం జరిగింది. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా పెందుర్తి శాసనసభ్యులు అన్నం రెడ్డి అదీప్ రాజ్ పాల్గొని ముందుగా సచివాలయంలో సచివాలయం సిబ్బంది తోను మండల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి గడపకు వెళ్లి తలుపు తట్టి వారికి ముఖ్యమంత్రి వర్యులు వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం నుండి అందిస్తున్న ప్రతి సంక్షేమ పథకాన్ని వివరిస్తూ ప్రతి అవ్వకు ప్రతి అక్కకు చెల్లెమ్మలకు ఉన్న కష్టాలను తెలుసుకోవడం జరిగింది.

ఇంట్లో పెద్దవాళ్లకు, వితంతువలు, వికలాం గులకు పెన్షను, ఇంటింటికి రేషన్ బియ్యం పథకం, మహిళామణులకు ఆర్థికాభివృద్ధి, రైతన్నలకు రైతు భరోసా, పిల్లలకు నాణ్య మైన చదువులు, నవరత్నాలు పేదలందరికీ సొంతిల్లు, డ్వాక్రా రుణాలు, నవరత్నాలు ఇలా ఎన్నింటినో ప్రజలకు అందిస్తూ జగనన్న మనకు అండగా ఉన్నాడని అన్నారు. భరణికం పంచాయతీ లో ప్రభు త్వం నుండి 3 కోట్ల 70 లక్షల రూపాయలు సంక్షేమ పథకాలు ద్వారా ప్రజలకు అందించడం జరిగిందని తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గ్రామంలో పర్యటిస్తూ జగనన్న సంక్షేమ పథకాలు అందుకున్న ప్రతి గడపకు వెళ్లారు. జగనన్న రాసిన లేఖను చూపిస్తూ మూడేళ్లలో ఆ కుటుంబానికి జగనన్న ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందిన తీరును వివరించారు. ఎమ్మెల్యే ప్రతి కుటుంబంతో మాట్లాడుతూ ఇప్పుడు జగనన్న సంక్షేమ పథకాలు అందుతున్న తీరుపై అభిప్రాయం చెప్పమని కోరారు. దాంతో ఆ కుటుంబమంతా ఎంతో సంతో షంగా జగనన్న చల్లగా ఉండాలని దీవిం చారు. ముఖ్య మంత్రి మన జగనన్న కావడం వల్లే మా జీవితాలు బాగుపడ్డాయని, మళ్లీ జగనన్నే ముఖ్యమంత్రి కావాలని హర్షాతో ంకాల తో ఆనందంగా తెలిపారు. ఎమ్మెల్యే అదీప్ రాజ్ మాట్లాడుతూ అనుక్షణం మనల్ని కంటికి రెప్పలా కాపాడుతున్న జగనన్న మన చెంత ఉన్నంతకాలం ఇక దేనికీ భయపడాల్సిన పనిలేదని ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో పరవాడ మండలం ఎంపీపీ పైల వెంకట పద్మ లక్ష్మీ శ్రీనివాసరావు, పరవాడ జడ్పీటీసీ పైల సన్యాసిరాజు , భరణికం సర్పంచ్ పెదిశెట్టి పూజ శేఖర్, పరవాడ మండల పార్టీ అధ్యక్షులు బొద్దపు చిన్నారావు, పరవాడ సర్పంచ్ సిరిపురపు అప్పలనాయుడు , పి బోనంగి సర్పంచ్ బండారు కల్పన రాజ్ శేఖర్, కలపాక సర్పంచ్ బోండా కనకరావు, గొర్లివాన్నిపాలెం సర్పంచ్ గొర్లి గోపి అమ్మలు, గొర్లివాన్నిపాలెం ఎంపీటీసీ గొర్లి వరలక్ష్మి ఎరుకు నాయుడు, పిఎసియస్ చైర్మన్ బురద రాజు , వెన్నలపాలెం ఉప సర్పంచ్ వెన్నెల సన్యాసిరావు, వై.సి.పి నాయకులు బొంది అచ్చిబాబు , పరవాడ మండల వ్యవ సాయ సలహా కమిటీ చైర్మన్ కోన రామారావు, పరవాడ ఎంపీడీఓ హేమ సుందరరావు, ఇఒఅర్ డి పద్మజ ,విద్యాశాఖా అది కారణి సునీత, పిఅర్ ఎఇ గండి రామారావు, అర్ డబ్లూయస్ ఎఇ షణ్ముఖ, అర్ ఇసియస్ ఎఇసాయి, ఎపిఎమ్ సాయి రమేష్, చంద్రవతి, అర్ ఐ శ్రీ లేఖ, హౌసింగ్ ఎఇ రెడ్డి, శ్రీనివాస్, సత్యనారాయణ, కావలి వాసు, పల్లా గోవింద్, గంగ రాజు, బండారు శ్రీను, సురాడ తాతారావు పాల్గొన్నారు.



# సామాజికంగా వెనుకబడిన యువతలో 'వ్యవస్థాపకత నైపుణ్యాలు' అనే అంశంపై సమీక్షా సమావేశం




ఆంధ్రాయూనివర్శిటీ (విజయభాను న్యూస్) : సెంటర్ ఫర్ స్టడీ ఆఫ్ సోషల్ ఎక్స్‌క్లూజన్ అండ్ ఇన్‌క్లూజివ్ పాలసీ (CSSEIP), ఆంధ్రా యూనివర్సిటీ 20 జూన్ 2022న "భారతదేశంలో సామాజికంగా వెనుకబడిన యువతలో వ్యవస్థాపకత నైపుణ్యాలు" అనే అంశంపైగెస్ట్ లెక్చర్‌ను నిర్వహించింది. ఆంధ్రా యూనివర్సిటీ రెక్టార్ ప్రొఫెసర్ కె.సమత ప్రారంభించారు. సంఘటన. ఈసందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన ప్రొ.సమత మాట్లాడుతూ.. ఏ వ్యాపార మైనా విజయవంతం కావాలంటే ఎంటర్ ప్రెన్యూర్‌షిప్ నైపుణ్యాలు అవసరమని, సామాజి కంగా వెనుకబడిన యువత ఆ నైపుణ్యాలను అలవర్చుకుని సొంతంగా వ్యాపా రాలు ప్రారంభించే అవకాశాలను అందిపుచ్చుకోవాలని సూచించారు.యువత తమ ఆలోచనలను ప్రాజెక్టులుగా మార్చుకోలేక అనేక అడ్డంకులు ఎదుర్కొంటున్నారని అన్నారు.సామాజికంగా వెనుకబడిన యువత తీవ్రమైన నిరుద్యోగం, సరైన నైపుణ్యాలు మరియు విద్య లేకపోవడం,అత్యంత సంక్లిష్టమైన వాతావరణంలో జీవిస్తున్నారని మరియు ఆర్థిక, మానవ మరియు మూలధన కొరతవంటి వాటిలో పెద్ద అంతరాలను కలిగి ఉన్నారని ఆమె పేర్కొన్నారు. వ్యవస్థాపకతతో సంబంధం ఉన్న రిస్క్‌యొక్క మూలకం. యువత ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి మరియు లాభదాయకమైనమరియు సరైన వెంచర్‌లను అన్వేషించడం ద్వారా సంస్థాగత రుణదాతల నుండి ఆర్థికాలను పొందాలిమరియు వారి స్వంత వ్యాపారాలను ప్రారంభించాలి, ప్రొ.. సమత జోడించారు.కార్యక్రమానికి అధ్యక్షత వహించిన సిఎస్ఎస్ఇఐపి డైరెక్టర్ డా.పి.సుబ్బా రావు ప్రసంగిస్తూ దేశాభివృద్ధికి దోహదపడే సామాజికంగా వెనుకబడిన యువతలో వ్యవస్థాపక ఆలోచనను పెంపొందించాల్సిన అవసరంఉందన్నారు. యువతకు వ్యాపారాలు చేపట్టేందుకు అనేక అవకాశాలు ఉన్నాయని, చదువు కున్నప్పటికీసరైన ఉద్యోగాలు దొరకడం లేదని పేర్కొన్నారు. లాక్‌డౌన్ ఫలితంగా కోవిడ్-19 మహమ్మారి కాలంలో చిన్నవ్యాపారవేత్తలు ఎదుర్కొంటున్న సమస్యలను మరియు ఆదా యాలు మరియు నష్టాలు కూడా తగ్గిపోవడంతో చిన్న వ్యాపాం ాలను ఎలా మూసివేయాల్సి వచ్చిందో ఆయన వివరించారు. యువతకు లైఫ్ స్కిల్స్‌మరియు ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్‌లో శిక్షణ అందించాల్సిన అవసరాన్ని ఆయన నొక్కి చెప్పారు.ఈ అంశంపై అతిథి ఉపన్యాసం చేస్తూ, తమిళనాడులోని సెంట్రల్ యూనివర్శిటీలోని స్కూల్ ఆఫ్ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ డీన్ డీన్ ప్రొ.ఎ.చంద్ర మోహన్ మాట్లాడుతూయువతను ప్రోత్సహించే మార్గంగా ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ చూడాలని అన్నారు. మరియు వారి వ్యాపారచతురతను క్యాష్ చేసుకోవడానికి వారి ప్రతిభ మరియు నైపుణ్యాలను తప్పనిసరిగా అన్వేషించాలి. కమ్యూనికేషన్ స్కిల్స్, లీడర్‌షిప్ స్కిల్స్, మోటివేషన్ యొక్క ప్రాముఖ్యతపై ఆయన నొక్కిచెప్పారుమరియు వారు లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలి మరియు నిజాయితీగా ఉండటం వల్ల సామాజికంగా వెనుకబడినయువత వారి అడ్డంకులను అధిగమించడానికి సహాయ పడుతుంది. ఈ కార్యక్రమంలో ఆంధ్రా యూని వర్సిటీఆర్ట్స్ అండ్ కామర్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పి.రాజేంద్ర కర్మాకర్ ప్రత్యేక ఆహ్వానితులుగా పాల్గొనిసర్టిఫికెట్లను పంపిణీ చేశారు. సిఎస్ఎస్ఇఐపి రీసెర్చ్ అసోసియేట్ డా.జి.శాంతరావు స్పీకర్‌ను సభికులకుపరిచయం చేశారు.

డా.ఎన్.బాబావలి, సభకు స్వాగతం పలికారు మరియు డా.బి.శివ రామ కృష్ణ అధికారికంగా ధన్యవాదాలను ప్రతిపాదించారు. ఈ కార్య క్రమంలో 90 మంది విద్యార్థులు, విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

# తండ్రి గొప్పతనం చాటి చెప్పేలా నాన్నకు ప్రేమతో ఈవెంట్

- కిక్కరిసిన వైజాగ్ ఎక్స్పో ప్రాంగణం
- కుటుంబ విలువలు కు అద్దం పట్టే విధంగా ఈవెంట్



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : కాన్సెప్ట్ ఈవెంట్స్ లో తనకు తానే సాటి అనిపించుకునే విధముగా అంతర్జాతీయ ఈవెంట్ డైరెక్టర్ వీరుమామ ఆధ్వర్యంలో నాన్నకు ప్రేమతో ఈవెంట్ ఔరా అన్పించింది. తన తండ్రి తనకిచ్చిన స్ఫూర్తితోనే ఇలాంటి ఎన్నో ఈవెంట్లు సమర్థవంతంగా నిర్వహిస్తున్నానని , కోవిద్ కారణం గా తండ్రి మరణం కలచి వేసిందని కన్నీటి పర్యంతం అయ్యారు. ఒక మనిషి ఉన్నత

స్థాయి లో ఉండాలంటే తండ్రి ఒక్క పాత్ర చాలా ముఖ్యం, అందుకే నా ప్రతి ఈవెంట్ ను ఒక చక్కటి మధురానుభూతీల మలుస్తాను అన్నారు. విశాఖ పట్నం పోర్ట్ అథారిటీ కి ఇంత చక్కటి కార్య్కార్మానికి సహాయం అందించినందుకు ధన్యవాదాలు తెలిపారు.

తండ్రి తో స్టైలిష్ వాక్ తో మొదలైన ఈవెంట్ లో తండ్రులు ఎంతో ఆప్యాయత తో తమ పిల్లలతో నడుస్తూ ఉంటె వైజాగ్ ఎక్స్పో ప్రాంగణం మార్రోృగిందనే చెప్పాలి. అలాగే తెలుగు సినిమా ల నుండి తండ్రి కి సంబందించిన సెంటిమెంట్స్ డైలాగ్స్ తో ఫామిలీ గేమ్స్ షో, కుటుంబ కథా పాటలకు ఫామిలీ నృత్యాలతో ప్రతి ఒక్కరి లోను ఉత్తజం రేకెత్తించింది. అలాగే ఫిట్ డాడ్ పేరిట స్టార్ డి సైకిల్ రేస్ అలరించాయి. అనంతరం డీజే డాన్స్ విత్ డాడ్ అని మొట్టమొదటి సారిగా నాన్నలతో కలిసి డీజే లో కుటుంభం సమేతంగా అందరు ఆనందించారు. అలాగే ప్రతి ఒక్కరు ప్లాస్టిక్ రహిత సమాజం కోసం పాటు పడాల్ని ప్రతిజ్ఞ చేయించి నారా సంచులు పంచిపెట్టారు. కార్యక్రమమ్ లో శ్రీ తరుణీ సత్యనారాయణ, వరుణ్ శ్రీనివాస్,టిడికో అశ్విని, సన్ గ్రీన్ శృతి ,సుధీర్ ,శేషు, నాయుడు, లలిత ,కమల్ పాల్గొన్నారు.వరుణ్ బజాజ్ సీఈఓ ఆడారి శ్రీనివాస్ ఆధ్వర్యంలో తెలుగమ్మాయి రన్నర్ కీర్తన వరుణ్ బజాజ్ చేతక్ ఎలక్ట్రిక్ స్కూటర్ ను లాంచ్ చేసారు.

పాల్గొన్న ప్రతి ఒక్కరికి ప్రసంస పత్రాలు, బహుమతులు మరియు వీ డెంటల్ నుండి ఫామిలీ కార్డ్స్ అందించారు. వైజాగ్ ఎక్స్పో రాజా రెడ్డి మాట్లాడుతూ ఈ ప్రాంగణం లో ఇలాంటి మంచి కార్యక్రమం చేయటం ఎంతో ఆనందమని, అలాగే ఎటువంటి మంచి కార్యక్రమమైనా ముందుంటామని అన్నారు.



# రాజ యోగంతో అరోగ్య సమాజం

## ఆధ్యాత్మిక శక్తికేంద్రము గా భారత్

## బ్రహ్మకుమారీస్, విజేఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా యోగ డే వేడుకలు



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : ప్రపంచ దేశాల్లో ఆధ్యాత్మిక శక్తి కేంద్రంగా భారత్ విరాజిల్లుతుందనీ విఎంఆర్ డి ఏ చైర్ పర్సన్ అక్కరమాని విజయనిర్మల అన్నారు.. ప్రజా పిత బ్రహ్మకుమారిస్ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం, వైజాగ్ జర్నలిస్టుల ఫోరం సంయుక్తంగా సోమవారం అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. ఇక్కడ డాబాగార్డెన్స్ విజేఎఫ్ ప్రెస్ క్లబ్ లో జరిగిన ఈ కార్యక్రమంలో వీఎంఆర్డీఏ చైర్పర్సన్ అక్కరమాని విజయనిర్మల ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. దైనందిన కార్యక్రమాల్లో యోగాను ఎంచుకుంటే వారికి సంపూర్ణ ఆరోగ్యం లభించడం ఖాయమన్నారు,, వివిధ ఆసనాల ద్వారా ఎంతో ఆరోగ్యం చేకూరుతుంది అన్నారు.. క్రమం తప్పకుండా యోగా దినోత్సవ వేడుకలు నిర్వహిస్తున్న బ్రహ్మకుమారిస్ ను, వైజాగ్ జర్నలిస్ట్ ఫోరంను విజయ నిర్మల అభినందించారు.. కార్యక్రమ నిర్వాహకులు బీకే రామేశ్వరి మాట్లాడుతూ ఎంతో మంది మహర్షులు, రుషులు, మునులు ద్వారా ఈఆసనాలు రూపొందించబడ్డాయి అన్నారు..

మానసిక, శారీరక సమస్యలు పరిష్కారానికి యోగా ఎంతగానో ఉపకరిస్తుంది అన్నారు.. నిత్య జీవితంలో నీరు, నిద్ర ఎంత అవసరమో యోగా కూడా అంతే ముఖ్యం అన్నారు.. సహజ రాజయోగం ద్వారానే ఆరోగ్యకరమైన సమాజం నెలకొంటుంది అన్నారు.. సభాధ్యక్షులు వైజాగ్ జర్నలిస్టు ల ఫోరం అధ్యక్షులు గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ ప్రతియేటా బ్రహ్మకుమారిస్ తో కలిసి యోగా దినోత్సవం నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు.. క్రమశిక్షణతో కూడిన జీవన విధానం అలవరచుకుంటే ఆరోగ్యకరమైన సమాజం తో పాటు మానసిక సమస్యల పరిష్కారానికి మార్గము సుగమం అవుతుంది అన్నారు.. ఫోరమ్ ఉపాధ్యక్షులు ఆర్ నాగరాజు పట్నాయక్ మాట్లాడుతూ అంతర్జాతీయ యోగా డే ను నిర్వహించడం అందులో అనేక మంది జర్నలిస్టులు భాగస్వామ్యం కావడము వల్ల ఎంతో ఉపయోగ పడుతుంది అన్నారు.. అన్ని వయస్సుల వారికి యోగా ఉపకరిస్తుందని చెప్పారు.. కార్య క్రమంలో తొలుత సుబ్బారావు తదితరులు ప్రాణాయామం. ఆసనాలు వేసి చూపారు. విజేఎఫ్ కార్యవర్గ సభ్యులు ఇరోతు ఈశ్వర రావు,సనపల మాధవరావు.. బ్రహ్మ కుమరీస్ ప్రతినిది శివ లీల, రూప, బీజేపీ మహిళా నేత ఎస్ వి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.. తొలుత రమ అక్క బృందం అందరికి ప్రసాదాలు అందజేశారు.



# మండు టెండలో సైతం గడప గడప మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ..



అనంతగిరి (విజయభాను న్యూస్) : మండు టెండలో సైతం అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. మండలంలోని కొత్తూరు పంచాయితీ గంగవరం, చీడివలస, తుమ్మనవలస మూడు గ్రామాల్లో 181 ఇళ్ళకు వెళ్లి, లబ్ధిదారులకు మూడేళ్ళ పాలనలో ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలపై అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఇంటికి పథకాలు అందుతుండడంతో ప్రజలు సంతృప్తి వ్యక్తం చేశారు. గతంలోని ఏ ఎమ్మెల్యే తమ గ్రామాలకు రాలేదని, సీఎం జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ రావడం సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ మాట్లాడుతూ..అమ్మ ఒడి, చేయూత, విద్యా దీవెన, వసతి దీవెన, పెన్షన్ కానుక, వడ్డీలేని రుణాలు తదితర పథకాలపై ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చిపెట్టాయని, సచివాలయం, వలంటిర్ వ్యవస్థలు దేశానికే ఆదర్శమన్నారు. గత ప్రభుత్వాల మనది మాటల ప్రభుత్వం కాదని, చేతలు ప్రభుత్వం అన్నారు. మన పథకాలలే మనలను అత్యధిక మెజార్టీతో గెలిపిస్తుందని, పార్టీలకు అతీతంగా పాలన సాగుతోందని, అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని, గడప గడప కు మన ప్రభుత్వం కార్యక్రమంలో గ్రామాల్లో పర్యటిస్తుంటే ప్రజల్లో విశేష స్పందన లభిస్తుందని, అభివృద్ధి దిశగా గ్రామాలను నడపడమే ప్రభుత్వం లక్ష్యమన్నారు. వైఎస్ఆర్సిపి ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి గంగాధర్ స్వామి, ఎంపీపీ నిలవేణి, సర్పంచ్ లు సీతయ్య, పెంటమ్మా, రాములమ్మ, అప్పారావు, సీమా, ఎంపీటీసీ అశోక్, జయశ్రీ, తౌటి నాయుడు, పిఏసీఎస్ చైర్మన్ కృష్ణమూర్తి, కో ఆప్షన్ సభ్యుడు మదీన, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ సూర్యనారాయణ, మాజీ సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు స్వామి, మాజీ సర్పంచ్ చిన్నయ్య, వైసీపీ నాయకులు గంగులు, మధుసూదన్, నవీన్, బాడం నాగేశ్వరరావు, లక్ష్మణ్ రావు, శ్రీను, రాము నాయుడు, ప్రసాద్, కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



### వైసీపీ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాలను అణగ దొక్క ప్రయత్నమే

## అయ్యన్నపాత్రుడు ఇంటి గోడ ధ్వంసం చేయడం

### తెలుగు దేశం పార్టీ మండల అధ్యక్షుడు అంటిపర్తి బుచ్చిబాబు



అనంతగిరి (విజయభాను న్యూస్) : అనంతగిరి మండల కేంద్రంలో తెలుగుదేశం మండల కమిటి ఆధ్వర్యంలో మీడియా సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది టీడీపీ మండల అధ్యక్షుడు బుజ్జిబాబు మాట్లాడుతూ మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు ఇంటి గోడ ధ్వంసం చేయడం అయ్యన్నపాత్రుడు పై కక్షసాదింపు తో వైసీపీ ప్రభుత్వం అన్ని అనుమతులు ఉన్నా గోడను కూల్చివేయడం సరికాదని అన్నారు జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన దగ్గర్నుంచీ కూల్చడమే అలవాటు చేసుకున్నారు. ఈయనకు కట్టడం అలవాటులేదు, చోడవరం లో జరిగిన మినీ మహానాడు లో మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు సత్యం మాట్లాడితే ఆయన మాట్లాడిన మాటలు జీర్ణించుకోలేక ఆయన పై కక్షసాదింపు కు వైసీపీ ప్రభుత్వం పూనుకొందన్నారు మాజీ జిల్లా పరిషత్ ఉపాధ్యక్షుడు కొట్యాడ అప్పారావు మాట్లాడుతూ ప్రభుత్వం బీసీ లకు రాష్టం లో చేసేదేమిలేదన్నారు బీసీ ల పై ప్రభుత్వం కక్ష కట్టింద్దన్నారు దానిలో భాగంగానే మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు గారి పై అక్రమ కేసులు ఇంటి కూల్చివేత అన్నారు కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఆనంద్, జోగులు, మాజీ సర్పంచ్ దేముడు, కొత్తూరు ఉప సర్పంచ్ గాలి నరేంద్ర, నిర్మల, పుష్పా నందం ,బిడ్డ లక్ష్మణరావు, కృష్ణ కలరాజు, తమ్మయ్య తదితరులు పాల్గొన్నారు,

## అగ్నిపథ్ స్కీమ్ రద్దు చేయాలని కోరుతూ జరుగుతున్నా శాంతియుత నిరసనలపై ప్రభుత్వ నిర్బంధ ఖండాను ఖండిచండి –సీపీఎం



విశాఖపట్నం (విజయభాను న్యూస్): దేశ రక్షణశాఖ లో అగ్నిపథ్ స్కీమ్ రద్దు చేయాలని,మోడీ ప్రభుత్వం యువత భవిష్యత్తు నాశనం చేయొద్దని, త్రివిధ దళాలలో పర్మినెంట్ పద్దతిలో ఉద్యోగాలు నియమించాలని కోరుతూ సిఐటియు. డివైఎఫ్ఐ. ఎస్ఎఫ్ఐ. ఐద్వా ఆధ్వర్యంలో మద్దిలపాలెం జంక్షన్ లో నిరసన కార్యక్రమాన్ని సిద్ధమవుతున్న కార్యకర్తలను పోలీసులు అడ్డుకొని అరెస్టు చేయడాన్ని భారతకమ్యూనిస్టుపార్టీ విశాఖజిల్లాకమిటీ ఖండిస్తున్నది, తక్షణం బేషరతు గా విడుదల చేయాలని కోరుతున్నాం

దేశసంపదను కార్పొరేట్ శక్తుల చేతుల్లో పెడుతూ, వారికి అవసరమైన సైన్యాన్ని తయారు చేసే విధంగా రక్షణ వ్యవస్థలో ప్రైవేటీకరణ విధానాన్ని ప్రవేశపెడుతూ మోడీ ప్రభుత్వం యువతను మోసగిస్తున్నది, మిలటరీలో చేరాలనే ఉద్దేశంతో శిక్షణ పొందిన యువత ప్రైవేటీకరణపై ఆగ్రహంతో స్వచ్ఛందంగా వీధుల్లోకి వచ్చి నిరసనలు వ్యక్తం చేశారు.

17 సంవత్సరాల నుండి 23 సంవత్సరాల వారికి అర్హత అని ఆర్మీ నుంచి తొలగిస్తే ఏం పని చేసుకోవాలో అర్థం కాదు. భరతమాత ముద్దుబిడ్డలను కాంట్రాక్ట్ పద్ధతిలో తీసుకుంటామ? ఆర్మీ రిక్రూట్మెంట్ పాత విధానాన్ని కొనసాగించాలని డిమాండ్ చేస్తున్నాం. నాలుగు సంవత్సరాలు ఆర్మీ లో చేసిన తర్వాత వేరే పెన్సన్ గాని ఇతర సౌకర్యాలు ఉండవు,వీరి భవిష్యత్తు నాశనం అయిపోతుంది, నిరుద్యోగులతో పోటీ పడతారు. అగ్నిపథ్పై దేశ వ్యాప్తంగా అన్ని రాజకీయ పార్టీలు స్పందిస్తుంటే మన రాష్ట్రంలో వైసిపి, టిడిపి, జనసేన వైఖరేంటో ప్రకటించడంలేదు.

ఒకవైపు పరిశ్రమలను అమ్మేస్తున్నారని, ప్రైవేటీకరణ చేస్తూ దేశాన్ని అంగట్లో అమ్మేస్తూ ప్రతిష్టను మంటగలుపుతున్నారని అన్నారు. దేశభక్తి పేరుతో మోడీ కొంగజపం చేస్తున్నారని అన్నారు. ప్రజలను దగా చేస్తున్నారని, స్వార్థ రాజకీయప్రయోజనాల కోసం దేశభక్తి అనే అయుధాన్ని వాడుతున్నారు.

దేశభక్తి పేరుతో సైన్యాన్ని ప్రైవేటుపరం చేస్తున్నారని, నాలుగేళ్ల తరువాత వారంతా కార్పొరేట్ కంపెనీల దగ్గర సెక్యూరిటీ గార్డులు, వాచ్‌మెన్లుగా పనిచేయాల్సి పరిస్థితి వస్తుందని తెలిపారు. దీనికోసం ప్రభుత్వం ఉచిత శిక్షణ ఇచ్చేందుకు సిద్ధపడిరదని తెలిపారు. సైన్యాన్ని ప్రైవేటుపరం చేయడం అంటే దేశ భద్రతను ఫణంగా పెట్టడమేనని వివరించారు. ఆందోళనలకు బిజెపియే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంది.

దేశభద్రత రిత్య ఆర్మీ రిక్రూట్మెంట్ పాత విధానాన్ని కొనసాగించాలని డిమాండ్ చేస్తున్నాం.



### జి.వి.యం.సి లో లక్ష గృహ నిర్మాణాలకి ప్రణాళిక

## సర్వే ప్రక్రియ వేగవంతం చెయ్యాలి

### -జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లికార్జున



విశాఖపట్నం, (విజయభాను న్యూస్) : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న నవరత్నాలు పేదలందరికి ఇళ్లు కార్యక్రమంలో భాగంగా జి.వి.యం.సి పరిధిలో లక్ష గృహ నిర్మాణాలకి ప్రణాళిక యుద్ధ ప్రాతిపదికన సిద్ధం జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లికార్జున అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం కలక్టరేట్ సమావేశ మందిరంలో ఆయన జి.వి.యం.సి మరియు గృహనిర్మాణ శాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గృహ నిర్మాణాలకు సంబంధించి క్షేత్రస్థాయిలో ఏమైనా సమస్యలు ఉన్నట్లు అయితే వెంటనే తమ దృష్టికి తీసుకు రావాలన్నారు. ప్రతీ జోన్ లో కూడా డేటా ఎంట్రీ కొరకు సిబ్బందిని నియమించుకొని షిఫ్టుల పద్ధతిలో 24లో7 పనిచేసేలా చూడాలన్నారు. ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం వివరాలను జోనల్ కమీషనర్లను అడిగి తెలుసుకున్నారు. ఇళ్ల నిర్మాణాలకు జోనల్ కమీషనర్ లు బాధ్యత వహించి త్వరితగతిన పనులు పూర్తి చేయాలన్నారు. పూర్తయిన గృహాలు ఆన్ లైన్ నందు ఎప్పటికప్పుడు నమోదు చేయడం ద్వరా జిల్లా పురోగతి సాధిస్తుందన్నారు. రానున్నది వర్షాకాలం అయినందున డెంగ్యూ ప్రభావం ఉంటుందని, దానికి తగు చర్యలు చేపట్టాలని జోనల్ కమీషనర్ లకు ఆదేశించారు. ఎప్పటికప్పుడు వారి పరిధిలో పర్యవేక్షణ చేసి డెంగ్యూ వ్యాధి వ్యాప్తి చెందకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కె.ఎస్.విశ్వనాథన్, గృహ నిర్మాణ శాఖ జిల్లా అధికారి పి.శ్రీనివాసరావు, ఈ.ఈ ఆర్.ప్రసంగ రాజు, జోనల్ కమీషనర్ లు, గృహ నిర్మాణ శాఖ మరియు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# గిరిజనులు 90 శాతం ఉన్న పంచాయతీలను షెడ్యూల్డ్ ప్రాంతంలో కలపాలి

### పాదయాత్ర ముగింపు సభలో దీసరి గంగరాజు అనంతగిరి జెడ్పీటీసి



అనంతగిరి (విజయభాను న్యూస్) మండలంలోని నాన్-షెడ్యూల్ ఏరియా గా ఉన్న గిరిజనులు ఎక్కువగా నివసిస్తున్న పంచాయతీలను షెడ్యూల్ ఏరియాలో కలపాలని,ప్రజల మౌళిక సమస్యలు పరిష్కారం చేయాలని, అనంతగిరి జడ్పీటీసీ దీసరి.గంగరాజు ఆధ్వర్యంలో 8 రోజులుగా కొనసాగిన పాదయాత్ర బీంపోలు పంచాయతీ కేంద్రంలో జ్యేష్ట. వెంకటరమణ అధ్యక్షతన బహిరంగ సభ జరిగింది ఈ సందర్భంగా జడ్పీటీసీ దీసరి.గంగరాజు మాట్లాడుతూ తేదీ 14- 06-2022 న రొంపల్లి పంచాయతీ మర్రివలస, పసిని గ్రామాల్లో పాదయాత్ర ప్రారంభమై కొండలు,గుట్టాలు వాగులు, దాటుతు మండుటెండలో ప్రజా సమస్యలపై పరిష్కారం కోరుతూ సమరభేరి మోగిస్తూ తేదీ 20-06-2022 న బీంపోలు లో ముగింపు జరిగింది మండల పరిధిలో గల ఈ దిగువ పంచాయతీల్లో,

1)రొంపల్లి, 2)ఎన్.ఆర్.పురం, 3)గరుగుబీల్లి,4)గుమ్మకోట, 5)బీంపోలు పంచాయతీల లో 76 గ్రామాలు షెడ్యూల్ ఏరియాలో చేర్చాలని ,ఫారెస్టు పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని, సాగులో ఉన్న బంజరు భూములకు పట్టాలు ఇవ్వాలని, ఇచ్చిన పట్టాలకు సబ్-డివిజన్ చెయ్యాలని,

ఎన్.ఆర్.పురం గిరిజనులు సాగులో ఉన్న నాన్ సర్వే గేప్ ఏరియా భూములను పట్టాలు ఇవ్వాలనిమంచినీటి తీవ్రత ఉన్న గ్రామలు, చినరాభ,పెదరాభ కోలనీ, చినపూతికవలస,దుండవలస,బీటుగరు, తర్మనవలస, గొడుగుమామిడి వలస,దిగువ కోటపర్తివలస,లిటికివలస మూలవలస,చొట్టెడివలస,కరకవలస, చినకోనెల, బూరాగ గ్రామాల్లో తీవ్ర నీటి సమస్యతో ఉన్నారు. పరిస్కరం చెయలని డిమాండ్ చెయడం జరిగింది. రొంపల్లి పంచాయతీ గిరిజనులకు ఆరోగ్యం సంబంధించి అత్యవసరం అయితే విజయనగరం జిల్లా మెంటాడ ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్తే డాక్టర్లు చూడటం లేదు.ఈ విషయంపై అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ గారు, ఐటిడిఎ ప్రోజెక్టు అధికారి వారు అ జిల్లా అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేయాలన్నారు.చిలకలగెడ్డ పంచాయతీ దాసరితోట పాలచింత నుండి మర్రివలస, పసిని మీదుగా రాభ నుండి రొంపల్లి పంచాయతీ కేంద్రానికి 9 కోట్లతో మంజూరైన రోడ్డు మధ్యలో నిలిపిఉన్నారు ప్రారంభించి పనులు పూర్తి చెయలని,గుమ్మకోట పంచాయతీ గుమ్మకోట నుండి శంకుపర్తి రోడ్డు నిర్మాణం పూర్తి చెయలని,బీంపోలు నుండి సరియపల్లి వరకు రోడ్డు నిర్మాణం చేప్పటాలని,జీలుగులపాడు బ్రిడ్జి నిర్మాణం, రామచంద్రపూరం బ్రిడ్జి నిర్మాణాలు పూర్తి చెయలనిడిమాండ్ చెయడం జరిగింది. గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కిల్లో. సురేంద్ర మాట్లాడుతూ నాన్ షెడ్యూల్ ప్రాంతంలో గిరిజన భూములకు,గ్రామాలకు,గిరిజనులకు రక్షణ లేకుండా పోతుంది. నేటికీ ఇల్లులు ఇవ్వలేదు తాటి కమ్మల గుడెసేలలో మాత్రమే జీవిస్తున్నారు. వారికి గృహలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.సిఐటియు జిల్లా కార్యదర్శి వి.ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్రమోదీ ప్రభుత్వం మతం పేరుతో,కులం పేరుతో గిరిజనుల మధ్య చిచ్చు రేపుతూ గిరిజన చట్టాలు, హక్కులను కాలరాస్తూ రిజర్వేషన్లు తూట్లు పొడుస్తున్నారు. గిరిజనులకు రక్షణ లేకుండా పోతుందన్నారు. పోరాడి హక్కులు సాదించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో కిల్లో. సురేంద్ర (అరుకు మాజీ జడ్పీటీసీ) గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడువి.ఉమామహేశ్వరరావు సిఐటియు జిల్లా కార్యదర్శికిల్లో. మోస్య టోకురు సర్పంచ్,సోమేల. నాగులు సిపిఎం మండల కార్యదర్శిజ్యేష్ఠ. వెంకటరమణ. గిరిజన సంఘం మండల అధ్యక్షుడుసివేరి.కొండలరావు (వెంగడ మాజీ సర్పంచ్)గిరిజన సంఘం మండల కార్యదర్శిగెమ్మేల.దేవన్న,బీమరాజు, కె.స్వామి. వార్డు మెంబర్లు సింహచలం, కుమారి,గ్రామ పెద్దలు మాదల. సన్యాసి,నీలన్న,లక్ష్మణ,మిరియాల.వెంకటరావుప్రేమకుమార్, పాదయాత్ర బృందం 300 మంది ప్రజలు పాల్గొన్నారు,



## సొంత ఇంటి నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మంత్రి అమర్



అనకాపల్లి (విజయభాను న్యూస్) : తన సొంత నియోజక వర్గ మైన అనకాపల్లిలో స్వగృహ నిర్మాణానికి మంత్రి అమర్ నాథ్ శ్రీకారం చుట్టారు. అనకాపల్లి గాంధీ నగర్లో నిర్మించనున్న ఈ ఇంటికి మంత్రి అమర్ నాథ్ సతీసమేతంగా సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ ఇంటి నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తిచేసి తన క్యాంప్ కార్యాలయాన్ని అనకాపల్లికి తరలించా లని అమర్ భావిస్తున్నారు. ఈ శంకుస్థాపన కార్యక్రమంలో అనకాపల్లి ఎంపీ బి.వీ. సత్యవతి, అనకాపల్లి నియోజక వర్గ ప్రముఖులు, నాయకులు, పెద్దయెత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆర్మీలో అగ్నివీర్ తొలి నోటిఫికేషన్ విడుదల

న్యూఢిల్లీ: అగ్నిపథ్ పథకంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. ఇండియన్ ఆర్మీలో అగ్నివీర్ నియామ కాలకు నోటిఫికేషన్ విడుదల చేసింది.

అంతేగాక ఎయిర్‌ఫోర్స్, నేవీలో కూడా అగ్నివీర్ నియామకాల కోసం తేదీలను ప్రకటించింది. మంగళవారం ఎయిర్‌ఫోర్స్ అగ్నివీర్ నోటిఫికేషన్.. ఈనెల 24న ఎయిర్‌ఫోర్స్ అగ్నివీర్ నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు వెల్లడించింది. ఇండియన్ ఆర్మీలో చేరేందుకు ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఈ రోజు నుంచే దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపింది. ఈ మేరకు అగ్నిపథ్ రిక్రూట్‌మెంట్ నోటిఫికేషన్‌కు సంబంధించిన పూర్తి షెడ్యూల్ విడుదల చేసింది. ఇదిలా ఉండగా ఓ వైపు అగ్నిపథ్ పథకానికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా నిరసనల జ్వాలలు రగులుతుంటే.. మరోవైపు కేంద్రం మాత్రం ఈ పథకం కింద నియామకాలపై తగ్గేదేలే అంటూ ముందుకు వెళ్తోంది.

## జులై 16న గీతం స్నాతకోత్సవం

సాగర్‌నగర్ (విజయభాను న్యూస్) : గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం 13వ స్నాతకోత్సవాన్ని ఈ ఏడాది జులై 16వ తేదీన నిర్వహిస్తున్నట్లు విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి.గుణశేఖరన్ తెలిపారు. గీతం డీమ్డ్ విశ్వవిదాలయం విశాఖ ప్రాంగణంలో ఇంజనీరింగ్, సైన్స్, ఫార్మశీ, లా, మేనేజ్‌మెంట్, ఆర్కిటెక్చర్, నర్సింగ్, హ్యూమానిటీస్ తదితర కోర్సులను 2021-22 విద్యా సంవత్సరం నాటికి పూర్తి చేసిన విద్యార్థులు స్నాతకోత్సవ డిగ్రీ కోసం జులై 2వ తేదీలోగా ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పూర్తి సమాచారం మరియు ఆన్‌లైన్‌లో ధరకాస్తు చేసుకోవడానికి గీతం వెబ్‌సైట్‌ను పరిశీలించాల్సిందిగా కోరారు.

## స్పందన అర్జీలు రీ ఓపెన్ కాకూడదు

### అర్జీలను కాలపరిమితిలోగా పరిష్కరించాలి

### - జిల్లా కలెక్టర్ డా.ఏ.మల్లికార్జున



విశాఖపట్నం, (విజయభాను న్యూస్) : స్పందన కార్యక్రమంలో వచ్చే వినతులపై శాఖాధిపతులు తక్షణమే ప్రతి స్పందించాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.మల్లికార్జున పేర్కొన్నారు. ప్రజల సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించుకునేందుకు స్పందన కార్యక్రమం రూపొందించబడిందని అన్నారు. సోమవారం కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో స్పందన దరఖాస్తుల పరిష్కారం మరియు పలు విషయాల పై జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భముగా జిల్లా కలక్టరు వివిధ ప్రభుత్వ కార్యాలయాలకు స్పందనలో వచ్చిన దరఖాస్తులు వాటి పరిష్కారము , పెండెన్సీ పై ఆరా తీశారు. జిల్లా కలెక్టర్ డా.ఏ.మల్లికార్జున మాట్లాడుతూ స్పందన వినతుల పరిష్కారంలో అలసత్వం వలదన్నారు. స్పందన కార్యక్రమం ద్వారా వివిధ సమస్యలపై ప్రజల నుండి స్వీకరించిన అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి నిర్దేశిత సమయంలో పరిష్కరించా లన్నారు. స్పందన అర్జీలు ఎట్టి పరిస్థితుల్లోనూ రీ-ఓపెన్ కాకూడదని, రీ-ఓపెన్ అయిన దరఖాస్తులు గల కారణాలు అన్వేషించి వాటిని సత్వరమే పరిష్కరించా లన్నారు. జిల్లాలో ఉన్న వాలంటీర్లు వారి వద్ద ఉన్న బయోమెట్రిక్ యంత్రాల సంఖ్య వివరాలు వెంటనే పంపించాలని జీ. వి.యం.సి అధికారులను ఆదేశించారు. ఖాళీగా ఉన్న వాలంటీర్ పోస్టులు వెంటనే భర్తీ చేయాలని, ఎక్కడ ఖాళీలు ఉండకూడదని ఆదేశించారు. విద్యుత్ మీటర్ల ఆధార్ సీడింగ్ వెంటనే పూర్తి చేయాలని విద్యుత్ శాఖ అధికారులకు ఆదేశించారు.

ఈ విషయముపై తగు చర్యలు చేపట్టాలని జాయింట్ కలక్టర్ కె.ఎస్.విశ్వనాథన్ కు సూచించారు. మంగళవారం జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా అన్ని శాఖల అధికారులు, ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

తదుపరి జిల్లా కలెక్టర్ స్పందన కార్యక్రమంలో ప్రజలనుండి విజ్ఞప్తులు స్వీకరించారు.

సోమవారం స్పందన కార్యక్రమం లో 180 విజ్ఞప్తులు అందాయి. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కె.యస్.విశ్వనాథన్, జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాస మూర్తి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు మాధవధార గ్రామ దేవత కుంచమ్మా ప్రధాన పండుగ



మాధవధార (విజయభాను న్యూస్) : గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న 50వ వార్డ్ మాధవధార గ్రామ దేవత శ్రీ కుంచు మాంభ ప్రధాన పండుగ నేడు రంగ రంగ వైభవంగా జరుగుతుంది, కరోనా మూలం గా గత రెండేళ్ల నుంచి సాధారణం గా జరిగిన వేడుకలు, ఈసారి సంబరాలు ఎంతో వేడుకగా జరుపుకుంటున్నారు, మాధవ యువజన సమాజం, మాధవ ధార గ్రామ స్థులు అంతా ఒక్కటిగా జరుపు కుంటున్న వేడుకలు చూడ్డానికి మన రెండు కళ్ళు సరిపోవు, వేషధారణలు, బారీ స్టేజ్ ప్రోగ్రామ్స్, లైటింగ్, మేళతాళాలు సందడి, బారీ సంఖ్యలో భక్తులు , మాధవ దార కళింగ సామాజిక వర్గ ప్రజలు నిర్వహిస్తూన్న తమ గ్రామదేవత ప్రధాన పండుగ, తెలుగు రాష్ట్రాల్లో మరే ఇతర ప్రాంతాల్లో నివసించే ఇంత ఘనంగా నిర్వహించ లేని విధంగా జరుగుతుంది అని ఎండా మాధవ స్వామి (మాధవధార) తెలియజేసారు.

## మహారాష్ట్రలో విషాదం..

### ఒకే ఇంట్లో 9 మంది అనుమానాస్పద మృతి



ముంబై: మహారాష్ట్రలో విషాదం చోటుచేసుకుంది. ఒకే కుటుంబానికి చెందిన తొమ్మిది మంది అనుమానాస్పద స్థితిలో మృతి చెందడం కలకలం రేపుతోంది. ముంబైకు 350 కిలోమీటర్ల దూరంలో ఉన్న సాంగ్లీ జిల్లాలోని మహైసల్ గ్రామంలో సోమవారం ఈ ఘటన వెలుగు చూసింది. ఒకే కుటుంబానికి చెందిన తొమ్మిది మంది ఇంట్లోనే విగత జీవులుగా కనిపించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. కుటుంబ సభ్యులంతా ఆత్మహత్యకు పాల్పడి ఉంటారని పోలీసులు అనుమానిస్తున్నారు.

ఇంట్లో ముగ్గురి మృతదేహాలు ఒకచోట, ఆరుగురి మృతదేహాలు వేర్వేరు చోట్ల లభ్యమయ్యాయని సాంగ్లీ ఎస్పీ దీక్షిత్ గెడమ్ తెలిపారు. అయితే పోస్టుమార్టం అనంతరం 9 మంది మరణానికి సంబంధించికచ్చితమైన కారణాలు తెలుస్తాయని పేర్కొన్నారు.

## తిరుపతి అభివృద్ధి పనులకు స్టాండింగ్ కమిటీ ఆమోదం

### - మేయర్ శిరీషా, కమిషనర్ అనుపమ అంజలి



తిరుపతి(విజయభాను న్యూస్): తిరుపతి అభివృద్ధి పనులకు తిరుపతి నగరపాలక సంస్థ స్టాండింగ్ కమిటి సమావేశంలో చర్చించి ఆమోదించడం జరిగిందని మేయర్ డాక్టర్ శిరీషా, కమిషనర్ అనుపమ అంజలి తెలిపారు. తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో సోమవారం స్టాండింగ్ కమిటి ప్రత్యేక సమావేశంలో మేయర్ డాక్టర్ శిరీషా, కమిషనర్ అనుపమ అంజలి, డిప్యూటీ మేయర్లు భూమన అభినయ్ రెడ్డి, ముద్రనారాయణ, అదనపు కమిషనర్ తంబల సునీత, స్టాండింగ్ కమిటి సభ్యులు ఎస్.కె.బాబు, నరసింహాచారి, తమ్ముడు గణేష్, ఉమాఅజయ్, కార్పొరేటర్లు రామస్వామి వెంకటేశ్వర్లు, పుల్లూరు అమర్నాధ్ రెడ్డి పాల్గొని చర్చించడం జరిగింది. డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి సూచనలు మేరకు 4వ డివిజన్లో సిసి రోడ్ నిర్మాణం కొరకు 19.80 లక్షలు మంజూరుకు ఆమోదించడం జరిగింది. 21వ వార్డు కార్పొరేటర్ ఈశ్వరమ్మ సూచనలు మేరకు ఎల్.బి.నగర్ పెద్ద కాలువ వద్ద రక్షణ గోడ నిర్మించేందుకు 16.30 లక్షలకు అనుమతి ఇవ్వడం జరిగింది. మాజీ సైనికులకు, సర్వీసు నందు వున్న సైనికులు నివాసముండే గృహాలకు ఆస్తిపన్ను మినహాయింపు కోరగా ఆరు మందికి ఆమోదం ఇవ్వడం జరిగింది. పి.ఎల్.ఆర్ కన్వెన్షన్ సెంటర్ వద్ద డ్యామేజి అయిన యుజిడి పైప్ లైన్ మార్చుటకు 48.60 లక్షలు మంజూరు చేయడం జరిగింది. 13వ వార్డు కార్పొరేటర్ ఆంజినేయులు సూచనలు మేరకు న్యూ ఇందిరానగర్, ఎస్.టి.వి నగర్ నందు సిసి రోడ్లు మరమ్మత్తులకు 27.10 లక్షలు మంజూరుకు అంగీకారం. ఆరవ డివిజన్లో సిసి రోడ్ నిర్మించుటకు 39.83 లక్షలు, నీటి పైపులు పొడిగించేందుకు 3.67 లక్షలు మంజూరు చేయడం జరిగింది. 20 లక్షలతో 33వ డివిజన్ కార్పొరేటర్ దూది కుమారి సూచనల మేరకు స్కావెంజర్స్ కాలనీ, అశోక్ నగర్ ప్రాంతాల్లో యూడిఎస్ కొత్త లైన్ కొరకు ఆమోదం, పారిశుధ్య కార్మికులకు పారిశుధ్య పనులు నిర్వర్తించుటకు పుష్ కార్ట్స్, విల్ భారోస్ తెప్పించుటకు రూ. 42,55,000 లకు, అదేవిదంగా రూ 16,87,000 లతో పారిశుధ్య కార్మికులకు అవసరమైన పనిముట్లు కొనుగోలుకు కమిటి ఆమోదించడం జరిగింది. 46వ డివిజన్లో కార్పొరేటర్ రాణి సూచనలతో రూ. 42,10,000 లతో కొత్త కాలువలు, సిసి రోడ్ల కొరకు, 47వ డివిజన్లో కార్పొరేటర్ కోటేశ్వరమ్మ సూచనలతీ కొత్త కాలువలకు, సిసి రోడ్లకు 20 లక్షలు, అదేవిదంగా 5%వా%వ డివిజన్ కార్పొరేటర్ అనీల్ కుమార్ సూచనల మేరకు రూ. 21,50,000 లతో కొత్త కాలువలు, సిసి రోడ్ల నిర్మాణాలకు కమిటి ఆమోదించడం జరిగింది.

2వ డివిజన్లో కార్పొరేటర్ ఉమాఅజయ్ సూచనలు మేరకు 41.50 లక్షలతో మురుగునీటి కాలువలు నిర్మించేందుకు అనుమతిస్తూ స్టాండింగ్ కమిటి నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మునిసిపల్ ఇంజనీర్లు చంద్రశేఖర్, వెంకట్రామి రెడ్డి, హెల్త్ ఆఫిసర్ డాక్టర్ హరికృష్ణ, రెవెన్యూ అధికారులు లోకేష్ వర్మ, సేతుమాధవ్ లు పాల్గొన్నారు.

## తెదేపా 'ఛలో నర్సీపట్నం'.. పలుచోట్ల నేతల గృహ నిర్బంధం



నర్సీపట్నం (విజయభాను న్యూస్) : మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడి ఇంటి గోడ కూల్చివేత, బీసీలపై దాడులు, హత్యలను నిరసిస్తూ తెదేపా 'చలో నర్సీపట్నం' కార్యక్రమానికి పిలుపునిచ్చిన నేపథ్యంలో పోలీసులు అప్రమత్తమయ్యారు. అనకాపల్లి జిల్లా వ్యాప్తంగా ఎక్కడికక్కడ ఆ పార్టీ నేతల్ని గృహనిర్బంధం చేశారు. అనకాపల్లి జిల్లా తెదేపా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్సీ బుద్దా నాగజగదీశ్వరరావు సహా స్థానిక నేతలను హౌస్ అరెస్ట్ చేశారు. నర్సీపట్నం పట్టణంలో పోలీసులు బారికేడ్లు ఏర్పాటు చేసి వాహనాలను తనిఖీ చేస్తున్నారు. అయ్యన్నపాత్రుడి ఇంటి వద్ద గోడ కూల్చిన ప్రదేశాన్ని పలువురు తెదేపా, సీపీఐ నేతలు పరిశీలించారు.

**అయ్యన్న ఇంటి వద్ద చింతకాయల విజయ్ దీక్ష**

ప్రభుత్వ వైఖరిని ఖండిస్తూ అయ్యన్న కుమారుడు చింతకాయల విజయ్ నర్సీపట్నంలో దీక్షకు దిగారు. అయ్యన్న ఇంటివద్ద ఏర్పాటు చేసిన శిబిరంలో ఆయన దీక్షకు కూర్చొన్నారు. నల్లకండువా వేసుకుని విజయ్ నిరసన తెలిపారు. మరోవైపు చుట్టుపక్కల జిల్లాల నుంచి నర్సీపట్నం బయల్దేరిన తెదేపా నేతలను పోలీసులు పలుచోట్ల అడ్డుకున్నారు. చలో నర్సీపట్నం కార్యక్రమానికి వెళ్లకుండా పశ్చిమగోదావరి జిల్లా తణుకులో మాజీ ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణను, వెన్నెలపాలెంలో మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తిని గృహనిర్బంధం చేశారు. విజయనగరంలో మాజీ ఎమ్మెల్యే కేఏ నాయుడును అరెస్ట్ చేశారు. పాడేరులో మాజీ మంత్రి కిడారి శ్రావణ్, మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరిలను పోలీసులు నిర్బంధించారు. తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు, తెలుగు మహిళ



అధ్యక్షురాలు వంగలపూడి అనిత, మాజీ మంత్రి మృణాళిని ఇళ్ల వద్ద బందోబస్తు ఏర్పాటు చేశారు. విశాఖ నుంచి వచ్చిన తెలుగు మహిళలు అయ్యన్నపాత్రుడు ఇంటికి వెళ్లి ఆయన సతీమణి పద్మావతితో మాట్లాడారు. కొందరు తెదేపా నాయకులు పోలీసుల కళ్లుగప్పి ఆదివారం రాత్రే నర్సీపట్నం చేరుకున్నారు. మాజీ ఎమ్మెల్యేలు గండి బాబ్జీ, పీలా గోవింద్ వెంకట సత్యనారాయణ, కేఎస్ఎన్‌రాజు తదితరులు వచ్చారు. 'చలో నర్సీపట్నం' నేపథ్యంలో పట్టణంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

## 'అగ్నిపథ్'పై భారత్ బంద్..

### - ఢిల్లీ సరిహద్దుల్లో భారీ ట్రాఫిక్ జామ్ - పలు రాష్ట్రాల్లో భద్రత పెంపు

ఢిల్లీ: 'అగ్నిపథ్' పథకాన్ని నిరసిస్తూ పలు సంఘాలు, రాజకీయ పార్టీలు భారత్ బంద్‌కు పిలుపు నిచ్చిన నేపథ్యంలో పలు రాష్ట్రాలు అప్రమత్తమయ్యాయి. ఎలాంటి అవాంఛనీయ ఘట నలు చోటుచేసుకోకుండా భద్రతను కట్టుదిట్టం చేశాయి. దేశ రాజధాని ఢిల్లీ సరిహద్దుల్లో పోలీసులు విస్తృ తంగా వాహన తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది. భారత్ బంద్ నేపథ్యంలో ఢిల్లీ సరిహద్దుల్లో పోలీసులు నేడు తనిఖీలు చేపట్టారు. దీంతో ఢిల్లీ - గురుగ్రామ్, ఢిల్లీ - నోయిడా హైవేలపై కిలోమీటర్ల కొద్దీ వాహనాలు నిలిచిపోయాయి. తనిఖీల తర్వాతే వాహనాలను ఢిల్లీ లోపలకు అనుమతిస్తామని పోలీసులు స్పష్టంగా చెప్పడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. హైవేలపై వేలాది వాహనాలు ట్రాఫిక్‌లో చిక్కుకున్న ఫొటోలు సోషల్‌మీడియాలో వైరల్‌గా మారాయి. మరోవైపు, అగ్నిపథ్‌పై కాంగ్రెస్ ఆందోళనల నేపథ్యంలో ఢిల్లీలోని పలు రహదారులను మూసివేశారు. దీంతో నగరంలోనూ పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ జామ్ ఏర్పడింది.

**ఝార్ఖండ్‌లో స్కూళ్లకు సెలవు..**

అగ్నిపథ్ ఆందోళనల దృష్ట్యా పలు రాష్ట్రాలు అప్రమత్తమయ్యాయి.



VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com